ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 20 సెప్టెంబర్ 2026
సంపుటి: 28 సంచిక: 158
Sunday 20 Septembar 2026
Vol.No 28 Issue No .158
హైదరాబాద్
Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# విద్యార్థులకు మరింత ఆకర్షనీయమైన రంగుల్లో యూనిఫాం

- వచ్చే ఏడాదికి ఇప్పటి నుంచే ప్రణాళిక
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి - ప్రజలను కోరిన సీఎం రేవంత్

- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక



హైదరాబాద్: విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షనీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ మిగతా2లో..

# జపాన్‌లో 20వ ఆసియా క్రీడలు అట్టహాసంగా ప్రారంభం..

## భారత అథ్లెట్లకు ప్రధాని మోదీ విషెస్

- జపాన్‌లోని ఐచీ-నగోయాలో 20వ ఆసియా క్రీడలు ఘనంగా ప్రారంభం
- భారత క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రారంభోత్సవంలో పతాకధారులుగా షూటర్ మను భాకర్, కబడ్డీ స్టార్ పవన్ సెహ్రావత్
- గత ప్రదర్శనను అధిగమించి మరిన్ని పతకాలు గెలవాలనే లక్ష్యంతో భారత్
- క్రికెట్, కబడ్డీ, హాకీలో టైటిళ్లను నిలబెట్టుకోవాలని చూస్తున్న టీమిండియా



న్యూఢిల్లీ : ఆసియా ఖండంలోనే అతిపెద్ద క్రీడా సంబరం మొదలైంది. జపాన్‌లోని ఐచీ-నగోయా నగరాలు వేదికగా 20వ ఆసియా క్రీడలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నగోయాలోని మిజుహో పార్క్ మిగతా2లో..

# బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

- బ్రిక్స్ సదస్సు నిర్వహణలో భారత దౌత్యంపై డైరెక్టస్ ప్రత్యేక నివేదిక
- పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించడంతో భారత వాదనలకు లభించిన మద్దతు
- క్వాడ్‌లో ఉంటూనే బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు 'డైరెక్టస్' ప్రస్తావన
- అమెరికాతో సంబంధాలు కొనసాగిస్తూ రష్యాతో భాగస్వామ్యం కీలకమని వ్యాఖ్య
- భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను ప్రస్తావించిందని వెల్లడి

న్యూఢిల్లీ : న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి మిగతా2లో..

# 22ఎ సమస్యలకు త్వరలో ముగింపు

- 12 అంశాలలో ఇప్పటికే 2 అంశాలకు జీవో జారీ
- మరికొన్ని అంశాలపై తీపికబురు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19, ( విజన్ ఆంధ్ర ): 22 ఎ సమస్యలకు త్వరలో ముగింపు పడనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన ప్రకటన మేరకు త్వరలో ప్రజలకు తీపికబురు అందుతుందని మంత్రి వెల్లడించారు. దీనిలో భాగంగా అసెంబ్లీలో ప్రకటించిన 12 అంశాలపై దృష్టి సారించి దశల వారీగా వాటిని నెరవేరుస్తున్నామని మిగతా2లో..

# దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు...

## కేసీఆర్‌కు చెంపపెట్టు అన్న మహేశ్ కుమార్ గౌడ్

- తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆరేనని విమర్శ
- ప్రభుత్వాలను కూల్చివేయడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆగ్రహం
- ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా



హైదరాబాద్, సెప్టెంబర్ 19 దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కు చెంపపెట్టు మిగతా2లో..

# దశాబ్దం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

- అక్టోబర్ 9న గుర్తింపు సంఘం ఎన్నికలు.. కార్మికుల హక్కులను పునరుద్ధరించిన ప్రజాపాలన ప్రభుత్వం
- విలీనం ప్రక్రియలో గుర్తింపు సంఘం ప్రతినిధులకు భాగస్వామ్యం



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): దాదాపు దశాబ్దం తర్వాత తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజాపాలన ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్టోబర్ 9న జరగనున్న ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పాల్గొనాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. 2016 జూలై 19న చివరిసారిగా గుర్తింపు సంఘం ఎన్నికలు జరగగా, ఆ తర్వాత ఎన్నికలకు అవకాశం లేకుండా మిగతా2లో..

# ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ



హైదరాబాద్, సెప్టెంబర్ 19 మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. మిగతా2లో..

# వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు

- పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపెట్టు అన్న కిషన్ రెడ్డి
- గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు
- భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శ



హైదరాబాద్, సెప్టెంబర్ 19 ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ మిగతా2లో..

# తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు

- టాస్క్ - డెల్ ఆధ్వర్యంలో 'ఉడాన్',
- 5,500 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ,
- మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన కీలక భేటీ



తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 19: తెలంగాణ యువతను భవిష్యత్ సాంకేతిక రంగానికి సిద్ధం చేయడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రతిష్టాత్మక 'ఉడాన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన ఆయన కార్యాలయంలో జరిగిన మిగతా2లో..

# సీఎం ఇలాఖాలో కాంగ్రెస్ పై కల్వకుంట్ల కవిత పాంచజన్య శంఖారావం

- నేడు మధ్యాహ్నం 3 గంటలకు కొడంగల్ (కోస్గి)లో పాంచజన్య సంకల్ప సభ
- ఘనంగా ఏర్పాట్లు చేసిన పార్టీ నాయకులు
- కొడంగల్ నుంచి కోస్గి వరకు భారీ ర్యాలీ



నిజామాబాద్ సెప్టెంబర్19 :( విజన్ ఆంధ్ర) : సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాంచజన్య శంఖారావం పూరించనున్నారు. కొడంగల్ నియోజవకర్గంలోని కోస్గి కాలేజీ గ్రౌండ్ లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే పాంచజన్య సంకల్ప సభకు పార్టీ నాయకులు ఘనంగా ఏర్పాట్లు పూర్తి మిగతా2లో..

# అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ తరఫున పోటీ చేయడమే కారణం
- సుప్రీంలో కేవియట్ దాఖలు చేసిన ఇతర ఎమ్మెల్యేలు



హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్వోన్నత మిగతా2లో..

# నా జీవితం ధన్యమైంది..

## - ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను
## - విశాఖలో చంద్రబాబు ఎమోషనల్

- విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం చంద్రబాబు భరోసా
- విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని భారీ ప్రకటన
- గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామని హామీ
- గత ప్రభుత్వ పాలనలో భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు






అమరావతి : విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. మిగతా2లో..

# ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు - మంత్రి లోకేశ్ నిర్ణయాలు

- లోకేశ్ నివాసంలో ఇంటర్ బోర్డు పాలకవర్గం సమావేశం
- 1978 నుంచి జారీ చేసిన ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలని నిర్ణయం
- ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 62కి పెంచాలని తీర్మానం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి మిగతా2లో..

## అనర్హత తీర్పుపై.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరపున గెలిచి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై శుక్రవారం హైకోర్టు అనర్హత వేటు వేసిన విషయం విదితమే. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పునిచ్చింది. ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే వర్తిస్తుందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లను తిరస్కరిస్తూ గతంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా పరిగణించాలని, తీర్పు ప్రతులను స్పీకర్ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, ఇదే వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్హత పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ'తో అనుసంధానించనున్నారు. విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం చేశారు. దీనికితోడు పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేసే క్రమంలో ఇన్విజిలేటర్లు, మూల్యాంకనదారుల శ్రమను గుర్తించి వారు అందుకునే భత్యాలను ఏకంగా 25 శాతం వరకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం థియరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్లను అందించనున్నారు. మూల్యాంకనంలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా తీవ్రమైన తప్పులకు పాల్పడినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

## దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు...

లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని తీవ్రంగా విమర్శించారు. కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నిక జరిగితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గతంలో టీడీపీ టికెట్‌పై గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన సబిత ఇంద్రారెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా?" అని ప్రశ్నించారు. కేసీఆర్ చర్యల వల్లే రాష్ట్రంలో ఫిరాయింపుల సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు. అదే సమయంలో బీజేపీపైనా ఆయన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాలను కూల్చివేయడం, పార్టీలను చీల్చడం బీజేపీకి అలవాటని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ ఇద్దరూ ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

## దశాబ్దం తర్వాత ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

పోయింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంది. ఎన్నికల అనంతరం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై తదుపరి ప్రక్రియను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఎన్నికల్లో గెలిచిన గుర్తింపు సంఘం ప్రతినిధులను అధికారుల కమిటీలో భాగస్వాములను చేసి, కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా విలీన ప్రక్రియను కొనసాగిస్తామని తెలిపింది. కార్మిక సంక్షేమంలో భాగంగా డీఏలు, ఫిట్‌మెంట్ చెల్లింపులు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల విడుదల, 1,432 కారుణ్య నియామకాలు, గతంలో తొలగించిన 250 మంది ఉద్యోగుల పునర్నియామకం వంటి చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం వివరించింది. పని భారం తగ్గించేందుకు 4,000 ఉద్యోగాల నియామకాలకు అనుమతి ఇవ్వడంతో పాటు 2,932 కొత్త బస్సుల కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఆర్టీసీ సంస్థను బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గుర్తింపు సంఘం ఎన్నికల ద్వారా కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది.

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు

అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.


### ఎన్నికల ప్రకటన

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వికారాబాద్ జిల్లా బ్రాంచ్ కార్యవర్గ సభ్యుల ఎన్నికల షెడ్యూల్

సంఘమునకు సంబంధించిన (15) మంది పాలక వర్గ సభ్యుల పదవుల కొరకు 04-10-2026 న నిర్వహించబోయే ఎన్ని కల వివరాలు మరియు సమగ్ర ఎన్నికల కార్యక్రమ పట్టిక కింద ఇవ్వబడింది:

| క్ర.సం | కార్యక్రమము | తేది | కాలం | వేదిక |
|---|---|---|---|---|
| 1 | నామినేషన్ల స్వీకరణ | 24.09.2026 | ఉ. 10:00 నుండి మ. 1:00 గంటల వరకు | సాయిరాం హాస్పిటల్, గంగారం, RTC బస్ స్టేషన్ దగ్గర వికారాబాద్. |
| 2 | నామినేషన్ల పరిశీలన | 25.09.2026 | ఉ. 10:00 నుండి మ. 1:00 గంటల వరకు | |
| 3 | నామినేషన్ల ఉపసంహరణ | 26.09.2026 | మ. 3:00 గంటల వరకు | |
| 4 | తుది పోటీదారుల జాబితా ప్రచురణ | 26.09.2026 | మ. 3:00 గంటల వరకు | |
| 5 | అవసరమైతే పోలింగ్ | 4.10.2026 | ఉ. 08:00 నుండి మ. 03:00 గంటల వరకు | విశ్వభారతి డిగ్రీ కళాశాల, RTC బస్ స్టేషన్ దగ్గర వికారాబాద్. |
| 6 | ఓట్ల లెక్కిం | 4.10.2026 | మ. 3:00 గంటల వరకు | |
| 7 | ఎన్నికల ఫలితాల ప్రకటన | 4.10.2026 | ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే | |

గమనిక: ఇతర పూర్తి వివరాల కొరకు క్రింది సంతకం చేసిన వారిని సంప్రదించగలరు.
తేది : 19-09-2026

జి.శ్రీనివాస్
ఎన్నికల అధికారి
మొబైల్: 9100115731


## విద్యార్థులకు మరింత ఆకర్షణీయమైన రంగుల్లో యూనిఫాం

పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్ షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని సీఎం అన్నారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు సబ్యసాచి ఘోష్, బాల మాయాదేవి, అహ్మద్ నదీమ్, దివ్య దేవరాజన్, నవీన్ నికోలస్, శ్రుతి ఓజా, సైదులు, సంతోష్ ,సీతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి - ప్రజలను కోరిన సీఎం రేవంత్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

**మూడు ప్యాకేజీల్లో పనులు**

విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## సీఎం ఇలాఖాలో కాంగ్రెస్ పై కల్వకుంట్ల కవిత పాంచజన్య శంఖారావం

చేశారు. 120 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పుతో భారీ సభా వేదిక ఏర్పాటు చేశారు. వంద మందికి పైగా ముఖ్య నాయకులు సభ వేదిక మీద కూర్చోనున్నారు. సభా ప్రాంగణంలో 10 వేల మంది ప్రజలు కూర్చొనేలా సీటింగ్ ఏర్పాటు చేశారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత మొదటి సారి కొడంగల్ కు వస్తున్న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికేలా పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కొడంగల్ నుంచి కోస్గి కాలేజీ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. కోస్గి పట్టణంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన తర్వాత కవిత నేరుగా కాలేజీ గ్రౌండ్ కు చేరుకుంటారు. హైదరాబాద్ శివారుల్లోని అప్పా జంక్షన్ వద్దకు కల్వకుంట్ల కవితకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు ఘన స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి ర్యాలీగా మొయినాబాద్, చేవెళ్ల, మన్నెగూడ, పరిగి మీదుగా కవిత కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రారంభమయ్యే గడ సింగాపూర్ కు చేరుకుంటారు.. అక్కడ స్వాగతం పలికి అనంతరం కొడంగల్ కు చేరుకుంటారు.. కొడంగల్ నుంచి భారీ ర్యాలీగా కోస్గి కాలేజీ గ్రౌండ్ కు చేరుకుంటారు. కొడంగల్ కు వస్తున్న కవితకు ఘన స్వాగతం పలికేలా దారి పొడవునా పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**కొడంగల్ గడ్డపై శంఖారావం**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కవిత కోస్గి సభ వేదిక పై నుంచి పాంచజన్య శంఖారావం పూరించనున్నారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత జోగులాంబ తల్లి ఆశీస్సులతో పాలమూరు గడ్డపైనే మొదట అడుగు పెట్టిన కవిత.. ఇప్పుడు రెండోసారి అత్యంత కీలకమైన సంకల్పం తీసుకోవడానికి పాలమూరు గడ్డనే ఎంచుకున్నారు. మే 8న షాద్ నగర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ నిర్వహించి అప్పటి వరకు మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తట్టి లేపిన కల్వకుంట్ల కవిత.. ఆదివారం కోస్గి సభ వేదిక పై నుంచి సబ్బండ వర్గాలు సకల జనుల అభివృద్ధి, సాధికారతతో కూడిన బహుజన తెలంగాణ సాధన కోసం తాను తీసుకోబోయే నిర్ణయాలను ప్రకటించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఎలా వంచనకు గురవుతున్నారు.. కృష్ణా జలాల దోపిడీని ఏపీ ప్రభుత్వం ఎంత యథేచ్ఛగా సాగిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు.

**స్వరాష్ట్రాన్ని పరిరక్షించే స్వీయ రాజకీయ శక్తి**

దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పరిరక్షించుకునేందుకు స్వీయ రాజకీయ శక్తి ఎందుకు అవసరమో కవిత వివరించనున్నారు. రెండు జాతీయ పార్టీలు ఢిల్లీకి గులాం గిరి చేస్తూ తెలంగాణ ప్రయోజనాలను ఎలా పణంగా పెడుతున్నాయో వివరించనున్నారు. తెలంగాణ సాధన కోసం ఏర్పడిన పార్టీ రాజకీయ పార్టీ సైతం రెండు జాతీయ పార్టీల దారిలోకి వెళ్లడంతో ఫక్తు తెలంగాణ ప్రయోజనాల కోసం గొంతు విప్పే పార్టీ లేకపోవడంతో కవిత తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకగా తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు చేశారు. తెలంగాణ మదర్ బోర్డుగా పని చేసే తమ పార్టీని ఆదరించాలని కోస్గి వేదిక మీది నుంచి ప్రజలను అభ్యర్థించనున్నారు. తమకు అవకాశం ఇస్తే బహుజన తెలంగాణాగా మన రాష్ట్రాన్ని ఎలా సుసంపన్నం చేస్తారో వివరించనున్నారు.

## జపాన్‌లో 20వ ఆసియా క్రీడలు అట్టహాసంగా ప్రారంభం..

అథ్లెటిక్ స్టేడియంలో జరిగిన అట్టహాస వేడుకలో జపాన్ చక్రవర్తి నరుహిటో ఈ క్రీడలను అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. రాబోయే రెండు వారాల పాటు వేలాది మంది క్రీడాకారులు పతకాల కోసం పోటీ పడనున్నారు. ఈ చారిత్రాత్మక ఈవెంట్ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ క్రీడా బృందానికి తన శుభాకాంక్షలు తెలిపారు. "ఐచీ-నగోయాలో ఆసియా క్రీడలు ప్రారంభమవుతున్న వేళ, భారత బృందానికి నా శుభాకాంక్షలు. ప్రతి క్రీడాకారుడు అద్భుతమైన కృషి, అంకితభావం, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించారు. వారిని చూసి భారతదేశం గర్విస్తోంది. వారు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలి, బాగా ఆడాలి, ప్రకాశించాలి!" అని ప్రధాని 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ప్రారంభోత్సవ వేడుక భారత్‌కు ఎంతో ప్రత్యేకంగా నిలిచింది. ఒలింపిక్ పతక విజేత, షూటర్ మను భాకర్, కబడ్డీ స్టార్ పవన్ సెహ్రావత్ భారత బృందానికి పతాకధారులుగా ముందుండి నడిపించారు. త్రివర్ణ పతాకాన్ని చేతబూని స్టేడియంలోకి అడుగుపెట్టిన వీరిపై దేశం భారీ అంచనాలు పెట్టుకుంది. 2023లో హాంగ్‌జౌలో జరిగిన గత ఆసియా క్రీడల్లో 28 స్వర్ణాలతో సహా మొత్తం 107 పతకాలు సాధించి భారత్ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఈసారి ఆ రికార్డును అధిగమించాలనే లక్ష్యంతో భారత బృందం బరిలోకి దిగుతోంది. ఆసియా క్రీడలకు జపాన్ ఆతిథ్యం ఇవ్వడం ఇది మూడోసారి. గతంలో 1958లో టోక్యోలో, 1994లో హిరోషిమాలో ఈ పోటీలు జరిగాయి. ఈసారి 45 దేశాలకు చెందిన క్రీడాకారులు 43 క్రీడాంశాల్లో తలపడనున్నారు. ఈ పోటీల్లో భారత్ పలు క్రీడల్లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. పురుషుల, మహిళల క్రికెట్, కబడ్డీ జట్లతో పాటు, పురుషుల హాకీ జట్టు కూడా తమ టైటిళ్లను నిలబెట్టుకోవాలని చూస్తోంది. బ్యాడ్మింటన్‌లో పీవీ సింధు, వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను భారత ప్రచారానికి నాయకత్వం వహించనున్నారు. షూటింగ్‌లో మను భాకర్, రెజ్లింగ్‌లో అమన్ సెహ్రావత్, బాక్సింగ్‌లో లవ్లీనా బోర్గోహెన్ వంటి ప్రముఖులు పతకాలపై కన్నేశారు. అథ్లెటిక్స్‌లో 75 మందికి పైగా భారత క్రీడాకారులు బరిలో ఉన్నారు. గుల్వీర్ సింగ్, తేజస్విన్ శంకర్, జ్యోతి యర్రాజీ, పారుల్ చౌదరి వంటి అథ్లెట్లు తమ సత్తా చాటడానికి సిద్ధమయ్యారు. షాట్‌పుట్‌లో తజిందర్‌పాల్ సింగ్ తూర్ వరుసగా రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచి, ఈసారి కూడా ఫేవరెట్‌గా పోటీ పడుతున్నాడు.

## తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు

సమావేశంలో టాస్క్ - డెల్ టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందంపై చర్చించారు. ఈ సమావేశంలో టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర కౌన్సిల్ కార్యదర్శి రామ్, టాస్క్ సీఈఓ నితిన్ కుమార్ రెడ్డి, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సీఓఓ నిఖిల్, డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులు కృష్ణ కిషోర్, రమేష్ జంపుల తదితరులు పాల్గొన్నారు. డెల్ టెక్నాలజీస్ సామాజిక బాధ్యతలో భాగంగా చేపడుతున్న ఈ ఉడాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఐదు ప్రధాన సాంకేతిక కేంద్రాల్లో అమలు కానుంది. అందులో హైదరాబాద్ కూడా కీలక కేంద్రంగా ఎంపిక కావడం విశేషం. ఇది మంత్రి శ్రీధర్ బాబు చొరవ, కృషితో సాధ్యమైంది. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో 25 కేంద్రాల్లో 5,500 మంది విద్యార్థులకు మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఐఐటీ ఢిల్లీ రూపొందించిన పాఠ్య ప్రణాళిక ఆధారంగా కృత్రిమ మేధస్సు, మేఘ గణనం, విద్యుత్ పరికరాల తయారీ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తారు. డెల్ టెక్నాలజీస్ సాంకేతిక సహకారం అందించనుంది. ఈ సందర్భంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ - ఉడాన్ అంటే యువతను నైపుణ్యాలతో శక్తివంతం చేసి విద్య నుంచి పరిశ్రమల వైపు, నైపుణ్యం నుంచి ఉపాధి వైపు తీసుకెళ్లే కార్యక్రమం అన్నారు. చదువు పూర్తయ్యాక ఉద్యోగం కోసం వెతకడం కాకుండా, చదువుకుంటున్న సమయంలోనే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకునేలా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువతకు కూడా ఈ అవకాశాలు అందాలని అన్నారు.

## బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది. పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది. అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది. ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది. అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది.

## 22ఎ సమస్యలకు త్వరలో ముగింపు

ఈ మేరకు కాలనీల సమస్యపై జీవో 118, సింగరేణి ప్రాంతంలో ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జీవో 76 ను విడుదల చేశామన్నారు.

ఎల్.బి.నగర్ నియోజకవర్గం లోని 44 కాలనీల్లో ఇళ్ల క్రమబద్ధీకరణకు సంబంధించి ధృవ పత్రాలను సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఈ క్యూర్ ప్రాంతాన్ని ప్రపంచంలోనే నెంబర్ 1 ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు సమస్యల పరిష్కారానికి గాను ఆధార్ వలే భూధార్ కార్డులు ఇస్తామని, ఈ క్యూర్ ప్రాంతంలో కూడా ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాల ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వలేమని తమకు ప్రజాసేవే ముఖ్యమని అన్నారు. ఇటీవల శాసనసభలో భూ సమస్యలపై సుదీర్ఘంగా చెప్పామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలు, 12 అంశాల మేరకు ఈ సరూర్‌నగర్ నియోజకవర్గం లో ఉన్న 64 కాలనీల్లోని 44 కాలనీల సమస్యను పరిష్కరించామని తెలిపారు.

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గ ప్రజలకు 118 జీఓ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఈరోజు నిలబెట్టుకున్నామని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ పార్టీవారు ప్రాతినిధ్యం వహిస్తున్నా తాము బేషజాలకు పోకుండా ఇక్కడి 44 కాలనీల సమస్యలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం నుంచి నిషేధిత ఉత్తర్వులున్నా ఇప్పుడు వాటిని నెలరోజులలోగా పరిష్కరించి ఇళ్లను రెగ్యులరైజ్ చేస్తామని, ఎవరి ఇళ్లుకూల్చరని స్పష్టం చేశారు.

జీవో 118 సహకారంతో మేడ్చల్ , రంగారెడ్డి జిల్లాలోని మరికొంత మందికి కూడా నెలలోగా సమస్య పరిష్కరిస్తామని ప్రకటించారు. ఈ ప్రాంత కాలనీలు చాలా కాలం నుంచి 22ఎలో ఉన్నాయని వివరిస్తూ 22ఎ కు సంబంధించి త్వరలో ఈ ప్రభుత్వం తీపి కబురు చెప్పనుందని తెలిపారు. 22ఎ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అమలులో ఉందని, దీనిని పరిశీలించుకోవచ్చునన్నారుఅయితే కొంతమంది దీనిని అసరాగా చేసుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మరో వారం రోజుల్లో సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఆదేశాలు రానున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ సమస్య, దరఖాస్తు చేసుకోని వారి సమస్యను పరిష్కరించేందుకు ఈ వేదికగా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు త్వరలో ఈ మేరకు శుభవార్త చెబుతారని ప్రకటించారు. సింగరేణి ప్రాంతంలో ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జీవో 76 ను అమలు చేయబోతున్నామని దీనికోసం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. మరో 45 రోజుల్లో పూర్తిస్థాయిలో భూసమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు డి.సుధీర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎల్. బి. నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యాష్కీ గౌడ్, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నా జీవితం ధన్యమైంది..

ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.

దశాబ్దాల నిరీక్షణకు తెర.. సర్వ హక్కులు మీవే!

"కూడు, గూడు, గుడ్డ అనేది మా విధానం. 40 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలని సంకల్పిస్తే, అదే స్ఫూర్తితో మేము పనిచేస్తున్నాం" అని చంద్రబాబు గుర్తుచేశారు. దశాబ్దాలుగా సొంత కష్టార్జితంతో నిర్మించుకున్న ఇళ్లలో నివసిస్తున్నా, వాటిపై పూర్తి హక్కు లేదనే వేదనతో జీవిస్తున్న లక్షలాది మందికి ఈ పట్టాభిషేకం ద్వారా విముక్తి కల్పించామన్నారు.

"నిన్నటి వరకు మీ ఇంటిపై మీకు హక్కు లేదు. కానీ ఈరోజు నుంచి మీ ఇంటి మీద సర్వ హక్కులు మీవే. ఇకపై అనుమానం లేదు, వివాదం లేదు, భయం లేదు. తిరుగులేని హక్కు మాత్రమే ఉంటుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖ నగర పరిధిలోని గాజువాక, పెందుర్తి, భీమిలి, గోపాలపట్నం సహా 111 మండలాల్లోని 399 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 19.33 లక్షల చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, రూ. 8,874 కోట్ల రిజిస్ట్రేషన్ విలువైన ఆస్తిని ప్రజలకు అప్పగించామని తెలిపారు. "నిన్నటి వరకు అప్పు కావాలంటే గ్యారెంటీ లేని మీరు, ఈరోజు ఈ ప్రభుత్వం ఇచ్చిన పట్టాతో ఏ బ్యాంకులోనైనా స్వేచ్ఛగా రుణం పొందవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు.

మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు

ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. "దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది" అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే!

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

"విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది" అని ఎద్దేవా చేశారు. "నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం" అని ఆయన ఉద్ఘాటించారు.

విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ!

విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. "రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది" అని ఆయన ప్రకటించారు.

విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, "ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ" అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు.

అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే!

పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వచ్ఛాంధ్ర'లో భాగస్వాములు కావాలని కోరారు. "2047 నాటికి 'వికసిత భారత్'తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది.

అదే సమయంలో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కరువు ప్రాంతాల్లో జగన్ టూర్

విజయవాడ, సెప్టెంబర్ 19,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో అంశాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు మెగా డీఎస్సీ అంశంపై ఎక్కువగా దృష్టి పెట్టిన పార్టీ.. ప్రస్తుతం రైతుల సమస్యలు, వర్షాభావ పరిస్థితులను కూడా ఉద్యమ కార్యాచరణలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని వర్షపాతం, సాగు పరిస్థితులు, నీటి కొరత, రైతుల ఇబ్బందులపై జిల్లా వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నట్లు వైఎస్సార్సీపీ తెలిపింది. పార్టీ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని జగన్ పేర్కొన్నారు. మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, వాటిలో 332 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని ఆయన తెలిపారు.సాగు విస్తీర్ణం తగ్గడంపైనా సమావేశంలో చర్చ జరిగింది. సాధారణంగా ఖరీఫ్‌లో 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా, ఈసారి 56.4 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు వేసినట్లు జగన్ పేర్కొన్నారు. దాదాపు 20 లక్షల ఎకరాలు సాగుకు దూరంగా ఉన్నాయని చెప్పారు. పంటలు వేసిన రైతులు కూడా వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు నష్టపోయారని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు వైఎస్సార్సీపీ వర్గాలు వెల్లడించినవే.వర్షాభావానికి సంబంధించి ప్రభుత్వం తగిన సమయంలో చర్యలు తీసుకోలేదని జగన్ ఆరోపించారు. ఫిబ్రవరిలోనే ఎల్‌నినో ప్రభావంపై హెచ్చరికలు వచ్చినప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలోనే "ఎల్లో నినో" అంటూ కూటమి ప్రభుత్వంపై రాజకీయ విమర్శ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నుంచే ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనే ప్రణాళికలు ప్రారంభించిందని మరో నివేదిక పేర్కొంటోంది.రైతులకు పంట నష్టం, సాగు చేయలేని భూములకు పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి అంశాలపై జగన్ పలు డిమాండ్లు చేశారు. కరువు ప్రభావిత మండలాలను ప్రకటించడం, రైతు రుణాల పునర్వ్యవస్థీకరణ, పంటల బీమాను పునరుద్ధరించడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వైఎస్సార్సీపీ నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుని జిల్లా వారీగా డిమాండ్లను ప్రభుత్వానికి అందించాలని సూచించారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తరించే అంశంపైనా సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో రైతులతో కలిసి కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జగన్ సూచించారు. రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడుతూ ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారుతాను కూడా పరిస్థితిని బట్టి కరువు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. దీంతో రాబోయే రోజుల్లో రైతుల సమస్యలు వైఎస్సార్సీపీ రాజకీయ కార్యక్రమాల్లో ప్రధాన అంశంగా మారే అవకాశం ఉంది.

## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

### 28,29,30 తేదీలలో హనుమకొండలో వార్షికోత్సవ వేడుకలు
### ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 ( విజన్ ఆంధ్ర,) : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఏర్పాటై 90 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, హనుమకొండ వేదికగా సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఘనమైన రాష్ట్ర స్థాయి వార్షికోత్సవ వేడుకలను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు కోరారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో ఏదునూరి వెంకట్రాజం అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హనుమకొండ వేదికగా రాష్ట్ర స్థాయి ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.దేశంలో విద్యార్థి హక్కులు, ఉచిత-నాణ్యమైన విద్య, నిరుద్యోగ నిర్మూలన, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్న ఏఐఎస్ఎఫ్ చరిత్రలో ఈ 90వ వార్షికోత్సవం ఎంతో చారిత్రాత్మకమైనదని తెలిపారు. విద్యార్థులు, యువకులు, ప్రగతిశీల వాదులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.రాష్ట్ర, జాతీయ నాయకులు ఈ వేడుకలకు హాజరై దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు కర్రె బిక్షపతి, సిరబోయిన కరుణాకర్, తోట బిక్షపతి,ఆదరి శ్రీనివాస్,మద్దెల ఎల్లేష్, ఉట్కూరు రాములు,కర్రె లక్ష్మణ్,బత్తిని సదానందం,ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్,హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,ఉట్కూరు ప్రణీత్ గౌడ్ ,భాష బోయిన సంతోష్, దిడ్డి పార్థసారథి, ల్యాదెల్ల శరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ 90 వార్షికోత్సవాల స్ఫూర్తి బ్యానర్ ను జాతీయ మాజీ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

## ఎస్ఐఆర్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ వెంకటాచారి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా పరిధిలో ఎస్ ఐ ఆర్ విధుల నిర్వహణపై అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సీడీపీఓలు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిగి ,కొడంగల్, తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు చెందిన చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారులు, సూపర్‌వైజర్లు, సమావేశంలో పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్ విధులను అంగన్వాడీ టీచర్లు సక్రమంగా విధులు నిర్వహించేలా పర్యవేక్షించడం సూపర్‌వైజర్ల ప్రధాన బాధ్యత అని అదనపు కలెక్టర్ తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అంగన్‌వాడీ టీచర్లపై, ముఖ్యంగా జీరో శాతం పురోగతి ఉన్న వారిపై, నిబంధనల ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేసేలా సీడీపీఓలు, సూపర్‌వైజర్లు ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే నెల 7వ తేదీలోగా పూర్తి స్థాయిలో ఎస్ ఐ ఆర్ విధులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పది మంది బీఎల్ఓలకు ఒక సూపర్‌వైజర్‌ను కేటాయించినట్లు తెలిపారు. ఓటర్లకు నోటీసులు జారీ చేసే సమయంలో బీఎల్ఓ తప్పనిసరిగా ఫొటో తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అలాగే నోటీసును తిరిగి ఓటరుకు అందజేసే సమయంలో అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి బీఎల్ఓకు సమర్పించేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారి కాంతారావు, డిఆర్ఓ స్వర్ణలత, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర)మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా (వీజూహీూ)కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ శనివారం పరిశీలించారు. అనంతరం శ్రీనిధి పథకాలపై రిసోర్స్ పార్సన్స్ (ఆర్.పి) లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనిధి పథకాల అమలు, రుణాల పంపిణీ, బకాయిల వసూళ్ల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులు, వసూలు కాని రుణ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులు, ఆర్.పి లను అదనపు కలెక్టర్ ఆదేశించారు.బకాయిల వసూళ్లకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న మొత్తాలను రికవరీ చేసేందుకు అధికారులు, ఆర్.పి లు సమన్వయంతో పని చేయాలని సూచించారు.శ్రీనిధి పథకాల లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

## గణేష్ భవన్ లో ప్రతిష్ఠించిన మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర)వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు, ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.శనివారం తెలంగాణ చౌరస్తా సమీపంలోని శ్రీ గణేష్ భవన్‌లో మహబూబ్‌నగర్ జిల్లా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. మట్టి గణపతిని ఏర్పాటు చేయడం ద్వారా గణేష్ ఉత్సవ సమితి ప్రజలకు మంచి సందేశాన్ని అందించిందని, ఇది ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.వినాయక విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 5 అడుగుల లోపు విగ్రహాల నిమజ్జనానికి మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ పరిధిలో మూడు కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేసి ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అప్పన్నపల్లి సమీపంలో మయూరి పార్క్ ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు, పంచవటి పాఠశాల సమీపంలో పార్క్ వద్ద ఒక కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేసినట్లు వివరించారు.పెద్ద గణపతి విగ్రహాల నిమజ్జనానికి కూడా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో చర్చించినట్లు చెప్పారు. బీచుపల్లి వద్ద నిమజ్జనానికి అవసరమైన నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గద్వాల జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి అవసరమైన ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు, ఉత్సవ కమిటీలు, అధికారులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.ప్రజల సహకారంతోనే గణేష్ ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన సమయంలోనూ ప్రజలు అధికారులకు సహకరిస్తూ జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భవిష్యత్‌లోనూ ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి ఎం.బాలయ్య, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, వి.హెచ్.పి. నగర అధ్యక్షుడు రెబ్బ విఘ్నేష్, సభ్యులు చేపల హనుమంతు, రాములు, మాల్యాద్రి, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని జడ్చర్ల మండలం పెద్దరేవల్ల గ్రామంలో నిర్వహించిన హో-హో పోటీల్లో సుమారు 400 మంది బాలురు, బాలికలు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 16, 17 తేదీల్లో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతోపాటు బాలికల జట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శైలజ కమల గుప్తా అభినందించారు. అలాగే పోటీలను విజయవంతంగా నిర్వహించిన పెద్దరేవల్ల గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పీఈటీ ముఖ్యద్దీన్‌ను అభినందించారు.గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను మరింత అభివృద్ధి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి. రాజశేఖర్ రెడ్డిని ఆదేశించారు. గ్రామీణ క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి. రాజశేఖర్ రెడ్డి, నిఖిల్ (ఫుట్‌బాల్ కోచ్), సునీల్ (అథ్లెటిక్స్ కోచ్), పీఈటీ ముఖ్యద్దీన్, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల హక్కులు ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యం

### ఎన్నికల్లో బస్ గుర్తుకు వోటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19: (విజన్ ఆఢ్ర)ఆర్టీసీ కార్మిక హక్కులు ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు శనివారం రోజున ఆసిఫాబాద్ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్(ూ×ుఖజ) ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు,ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి,విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో కార్మికులను మోసం చేసిందని అన్నారు,ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు,ఆర్టీసీ కార్మిక హక్కులు జుఖ తోనే సాధ్యమని అన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అధికారుల వేధింపులు తగ్గిస్తామని,పిఆర్సి డబ్బులు పెండింగ్లో ఉన్న ,జజూ డబ్బులు ఇప్పిస్తామని అన్నారు.ఎన్నికలలో కార్మికులు బస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాము,2017,2021ూ=జ బకాయిలు ఇప్పిస్తామని,.అలాగే 2025 కు సంబంధించి మెరుగైన వేతన సవరణ చేస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,డ్రైవర్, కండక్టర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,జజూ డబ్బులు ఇప్పిస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,ఈ సమావేశంలో ూ×ుఖజ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ూ. చిరంజీవి, డిపో సెక్రటరీ ఏల్పుల అశోక్, ఉపాధ్యక్షుడు మహేష్ కోశాధికారి మోహన్ బాబు ,సహాయ కార్యదర్శి నరేష్, రీజనల్ సహాయ కార్యదర్శి రఫిక్ ,తలిఫ్, ప్రసాద్, సతీష్, దామోదర్, శ్రీనివాస్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ్ నగర్‌లో ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్

### చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 1,000 మందికి అన్న ప్రసాద వితరణ



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 19 :(విజన్ ఆంధ్ర)హైదరాబాద్: శేరిలింగంపల్లి ఆదర్శ నగర్ యూత్ అసోసియేషన్ గణనాథ మండపం వద్ద బీజేపీ రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, 1,000 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చింతకింది గోవర్ధన్ గౌడ్ ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పించడం అభినందనీయమని నందకుమార్ యాదవ్ అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీ నాయకులు, మోదీ అభిమానులు తమ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.చింతకింది గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ పేరుత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం తనకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆదర్శ నగర్ కాలనీ యూత్, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్, ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోని గణనాథ మండపాల వద్ద మొత్తం దాదాపు 6,000 మందికి పైగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, నాగేశ్వరరావు, రంగా గౌడ్, బెజగం కేశవులు, పుట్ట వినయకుమార్ గౌడ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ నాయి, రవీందర్ రెడ్డి, అల్లూరయ్య, శ్రీనివాసరావు, అరుణ్ గౌడ్, దాకయ్య గౌడ్, కృష్ణ, శ్రీకాంత్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయ గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను ప్రజలందరూ సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో శ్రేయస్సు, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను కూడా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, డి.సి.ఆర్.బి. ఇన్‌స్పెక్టర్ టాటా బాబు, గద్వాల సీఐ శ్రీను, అలంపూర్ సీఐ వి. ప్రదీప్, ఆర్ఐలు నరేష్, వెంకటేష్, హరీఫ్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మీడియా మిత్రులు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతి నాయుడు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎఫ్ సీఐ స్వచ్ఛతా హి సేవా -వైద్య శిబిరం

### ఎఫ్ సీఐ నల్లగొండలో పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం




ఉమ్మడి నల్లగొండబ్యూరో,సెప్టెంబర్19,(విజన్ ఆంధ్ర)"స్వచ్ఛతలో భాగస్వామ్యం-స్వచ్ఛ భారత్,వికసిత భారత్"థీమ్తో స్వచ్ఛతా హి సేవా-2026 కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా శనివారం ఎఫ్ సీఐ నల్లగొండ డివిజనల్ కార్యాలయం-బీఎస్సీ నల్లగొండలో పారిశుధ్య కార్మికులు,వారి కుటుంబ సభ్యుల కోసం నల్లగొండ రివర్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులు డా.కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,వారి ఆరోగ్యం,సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఈ శిబిరంలో పారిశుధ్య కార్మికులు,వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యం,పరిశుభ్రత,వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు కృష్ణమూర్తి,రత్న స్వప్న, ఏడుకొండలు,రాకేష్, ఉద్యోగులు బాబీ నాయక్, క్రాంతి,సతీష్ రెడ్డి,రాఘవేంద్ర,జనార్ధన్,అజయ్,రాజు,హమాలీల ప్రతినిధి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నగర్ లో గణపయ్యకు మహిళల కుంకుమ పూజలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర) మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ రోడ్ నెంబర్ 15 లో సూర్య నగర్ గణేష్ మండలి వద్ద గణపయ్యకు మహిళలు కుంకుమ పూజలు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున వచ్చి కుంకుమ పూజతో పాటు గణపయ్యకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏటా గణపతి నవరాత్రుల్లో సూర్య నగర్ గణేష్ మండలి వద్ద ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటారు. సూర్య నగర్ రోడ్ నెంబర్ 15 లోని స్థానికులు గణపయ్యకు తీరక నైవేద్యాలు సమర్పిస్తూ స్వామి ఆశీస్సులు పొందుతుంటారు. కార్యక్రమంలో సూర్య నగర్ గణేష్ మండలి నిర్వాహకులు సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## కలెక్టర్ చొరవతో వృద్ధుడిని ఇంటికి తీసుకెళ్లిన కుమారుడు

### ఆపదలో ఉన్న వృద్ధుడికి అండగా జిల్లా యంత్రాంగం కుటుంబ సభ్యులతో కలిపిన జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,( విజన్ ఆంధ్ర)కుటుంబ సభ్యుల ఆదరణకు దూరమై, తనను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన ఓ వృద్ధుడికి జిల్లా కలెక్టర్ కె. హరిత మానవతా దృక్పథంతో తక్షణ సహాయం అందించి, తిరిగి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. జిల్లాలోని కాగజ్‌నగర్ మండలం బోడేపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే వృద్ధుడు తన కుమారుడు తనను పట్టించుకోవడం లేదని, తన పోషణ బాధ్యతలు నిర్వహించడం లేదని తెలుపుతూ ఈ నెల 18వ తేదీన సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చారు. తన పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకురాగా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. వృద్ధుడి వద్దకు స్వయంగా వెళ్లి ఆయన పరిస్థితిని, కుటుంబ నేపథ్యాన్ని, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని తక్షణమే అవసరమైన రక్షణ, వసతి కల్పించేలా సంబంధిత అధికారులను ఆదేశించగా వృద్ధుడి భద్రత, సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఈ విషయం తెలుసుకున్న వృద్ధుడి కుమారుడు స్పందించి, తన తండ్రిని ఇకపై తానే చూసుకుంటానని జిల్లా యంత్రాంగానికి తెలియజేశారు. తన తండ్రి పోషణ బాధ్యతను పూర్తిగా స్వీకరిస్తానని, ఆయనను ప్రేమగా, సంతోషంగా చూసుకుంటానని హామీ ఇచ్చారు. తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులకు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చొరవతో, వృద్ధుడి కుమారుడితో మాట్లాడి కుటుంబ సభ్యుల బాధ్యతలను వివరించారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఆదరించడం, వారి అవసరాలను చూసుకోవడం ప్రతి కుటుంబ సభ్యుడి బాధ్యత అని సూచించారు. వృద్ధుడిని ఇకపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ఆయనకు అవసరమైన ప్రేమ, ఆప్యాయత, భద్రత, సంరక్షణ అందించాలని సూచించారు. కుమారుడు తన తండ్రిని ఇంటికి తీసుకువెళ్లడంతో వృద్ధుడు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ చొరవతో తన సమస్య పరిష్కరించబడిందని, తన కుటుంబ సభ్యులతో కలిసి ఉండే అవకాశం లభించిందని వృద్ధుడు ఆనందం వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు కుటుంబానికి భారంగా కాకుండా కుటుంబానికి మార్గదర్శకులుగా ఉంటారని, వృద్ధాప్యంలో వారికి కుటుంబ సభ్యుల అండ, ఆప్యాయత, భద్రత ఎంతో అవసరమని తెలిపారు. వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారి గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

## అనుమతి లేకుండా విధులకు గైరహాజరు అయ్యే వారిపై చర్యలు జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,( విజన్ ఆంధ్ర)ప్రజలకు సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సరైన అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైరహాజరు అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్లపై చర్యలు తీసుకోవలసిందిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులకు చరవాణి ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తూ విధుల పట్ల సమయపాలన పాటించని, తరచుగా విధులకు గైరహాజరయ్యే ఉద్యోగులు ఎవరైనా ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ముందుకు సాగాలి: ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్

### రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ లకు శిక్షణ తరగతులు



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్19:(విజన్ ఆంధ్ర)గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ అన్నారు.ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ ఫంక్షన్ గార్డెన్ లో ఆసిఫాబాద్ నియో జకవర్గ పరిధిలోని సర్పంచులకు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ శిక్షణ కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో స్థానిక సంస్థలు, ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమన్నారు. గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల భాగస్వామ్యా న్ని పెంచాలన్నారు.పంచాయతీ రాజ్ వ్యవస్థ నుంచి దేశ రాజకీయాల వరకు పలు అంశాలపై ఏఐసిసి తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి సచిన్ సావంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పాటు గత బీఆర్ఎస్,నూతనంగా ఏర్పడిన టిఆర్ ఎస్ పార్టీల పై తీవ్రస్థాయిలో విమర్శించారు.73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో రాజీవ్ గాంధీ ఆలోచన కీలకమని తెలిపారు.మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా స్థానిక సంస్థల్లో నాయకత్వ అవకాశాలు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ స్థానిక సంస్థల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు.దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడి చేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దేశ పాలన కొద్దిమంది పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే పరిమితమైందంటూ అదానీ, అంబానీల పేర్లను ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు.గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సర్పంచులపై ఉందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని గ్రామ గ్రామానికీ తీసుకెళ్లడమే శిక్షణ శిబిరం ఉద్దేశమని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సోనియా గాంధీ పాత్ర ఉందని తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో ఏర్పడిన పార్టీ అసలు ఉద్దేశం తెలంగాణను దోచుకోవడమేనని ఆరోపించారు.తెరాస అంటే తెలంగాణ రాష్ట్ర సమితి కాదని "తెలంగాణ లూట్ సమితి" అని అన్నారు.ఆ పాలనలో పేదలు మరింత పేదలుగా మారగా..కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు ధనవంతులయ్యారని ఆరోపించారు.బీఆర్ఎస్ కుటుంబం కోసం పాలన సాగించిందని, కాంగ్రెస్ మాత్రం ప్రజల కోసం ప్రభుత్వం నడుపుతోందని ఇదే కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ మధ్య వ్యత్యాసం అని అన్నారు..తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు భారీగా ఉందని చెబుతూ "ఈ రోజే ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా క్లీన్ స్వీప్ చేస్తుంది" అంటూ ధీమా వ్యక్తం చేశారు.దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంలో తెలంగాణ ప్రజలు రాహుల్ గాంధీకి అండగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, గ్రంథాలయం చైర్మన్ అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు,మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోరే సంతోష్,ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ సుద్దాల శ్రీనివాస్,జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ హర్షత్ హుస్సేన్,మండలాల అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గం సభ్యులు,=ఛా=వా రాష్ట్ర చైర్మన్ మార్కా రాజేంద్ర ప్రసాద్ యాదవ్,జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర,ప్రోగ్రాం కోఆర్డినేటర్ జా ఫర్, జోనల్ కోఆర్డినేటర్ నవీన్, నేషనల్ ట్రైనర్ జ్యోత్స్న నాయక్, నేషనల్ ట్రైనర్ సమీనా, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయం అయిజ బస్టాండు.. కనీస సౌకర్యాలు కల్పించి

### ఏటా కేవలం అద్దె రూపేణా (70షాప్స్) 2.50 కోట్లు నిత్యం 102 బస్సులు రాకపోకలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి




అయిజ సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని అర్ టి సి. బస్టాండ్ ను అయిజ పట్టణ అధ్యక్షులు తెలుగు నరసింహ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ,పలు సమస్యలతో విలయమాడుతుందని, ముఖ్యంగా గత మూడు సంవత్సరాల నుంచి ఈ బస్టాండ్ కు 3 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చి అత్యాధునిక బస్టాండ్ నిర్మించాలని పలుమార్లు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం జరిగింది. కానీ కేవలం 40 లక్షల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇది ఏ మూలన సరిపోవు పనులు కూడా నాణ్యత లోబహిష్టంగా ఉన్నాయి.ముఖ్యంగా డిపో మేజర్, రీజినల్ మేనేజర్ కి మా పార్టీ తరుపున డిమాండ్ చేయడమేమంటే ఈ యొక్క బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీకి సంబంధించి 70 సెటర్లకు పైగా షాపింగ్ కాంప్లెక్స్ పై ఉన్నాయి. ఏటా 2.50 కోట్ల అద్దె వస్తుంది. అదేవిధంగా ప్రతిరోజు వివిధ రాష్ట్రాలకు ఈ బస్టాండ్ నుండి 102 బస్సులు వచ్చిపోతున్నాయి. మరి ఎలాంటి వసతులు లేవు కనీసం టాయిలెట్స్ కూడా సరిగా లేవు, హోటల్ లేకపోవడం వల్ల ప్రయాణికులు బయట వెళ్లి టిఫిన్లు టీలు భోజనాలు చేసి రా వచ్చే లోపల బస్సు ఉంటదో పోతుందని చాలామంది ఆందోళన పడుతున్నారు. అదేవిధంగా కనీసం మంచినీటి సౌకర్యం లేదు, బస్టాండ్లో కనీసం సీసీ కెమెరాలు కూడా లేవు మా డిమాండ్ ఒకటే ఈ బస్టాండ్ 40 సంవత్సరాల క్రితం నిర్మించినారు. దీన్ని పూర్తిగా తీసి నూతన బస్టాండ్ నిర్మాణం చేసి ఇది సెంటర్ లో ఉంది సెంటర్లో కాకుండా ఒకవైపు నిర్మించి నూతనంగా నిర్మించాలని ఎందుకంటే సెంటర్లో ఉండడం వల్ల చాలా ఇబ్బంది అవుతుంది. దీన్ని నూతనంగా ఒకవైపు నిర్మించి అదే విధంగా అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఇంత ఆదాయం ఉన్నటువంటి బస్టాండ్ ఎక్కడ లేదు కాబట్టి వెంటనే మేము ఇచ్చినటువంటి ప్రతి డిమాండ్ నెరవేర్చాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అయిజ మండల అధ్యక్షులు ,గోపాలకృష్ణ,నాయకులు కంపాటి భగత్ రెడ్డి,లక్ష్మణ్ గౌడ్, తూముకుంట అంజి,ప్రతీప్,లవకుశ,రజక నర్సింహ,శ్రీకాంత్,జగన్,రామంజి తదితరులు పాలుగొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించిన

### --ఏక్లాస్ పురం దేవ బండ గ్రామ రైతులు

అయిజ సెప్టెంబర్ 19?(విజన్ ఆంధ్ర బ్యూరో)ఇప్పటికే వర్షాలు లేక వర్షాధార పంటలంతా ఎండిపోగా బోర్ల కింద వేసుకున్న పంటలైన పండించుకుందాం అనుకుంటే విద్యుత్ సక్రమంగా రాకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని ఏక్లాస్ పురం, దేవ బండ గ్రామాలకు సంబంధించిన రైతులు కరెంటు కోతలపై శనివారం అయిజ పట్టణంలోని సబ్ స్టేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 24 గంటలు ఇవ్వాల్సిన కరెంటును సుమారు 12 గంటలు కూడా ఇవ్వకుండా రోజుకు 7 గంటలు మాత్రమే ఇస్తూ ఉన్న పంటలను కూడా ఎండ కొడుతున్నారని రైతులు ఆవేదన చెందారు. ఈ విషయంపై స్థానిక ఎలక్ట్రికల్ ఏఈ చెన్నయ్య రైతులతో మాట్లాడుతూ , పై నుండి వచ్చిన ఆదేశాల మేరకు మీకు రావాల్సిన 10 గంటల కరెంటును ఫుల్ ఫీల్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురువ నాగన్న, మాజీ సర్పంచ్ కోడెల తిమ్మప్ప , వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు



## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలి

### కరువు పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించి రైతులకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ రాములు కు వినతిపత్రం అందజేత

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులను ఆదుకునేందుకు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం అఖిల భారత రైతు ' కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ రాములు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.లాల్ కుమార్ ట్లాడుతూ వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. వర్షాభావం, సాగునీటి కొరత, పంటల సాగుకు పెరుగుతున్న పెట్టుబడి వ్యయం వంటి సమస్యలు రైతులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు.రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నప్పటికీ ప్రకృతి పరిస్థితులు అనుకూలించకపోవడంతో పెట్టుబడులు తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోతోందని పేర్కొన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని ప్రతి మండలంలో పంటల పరిస్థితి, వర్షపాతం, సాగునీటి లభ్యత, భూగర్భజలాల స్థాయి, పంట నష్టం తదితర అంశాలపై ప్రత్యేక బృందాలతో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. సర్వే నివేదిక ఆధారంగా జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులకు పంట నష్టపరిహారం అందించడంతో పాటు పంట రుణాలపై తగిన ఉపశమన చర్యలు చేపట్టాలని, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుంచి రైతులపై ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పశువులకు అవసరమైన పశుగ్రాసం, తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎండిపోయిన చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు తదితర నీటి వనరులను పునరుద్ధరించేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు.రైతుల వాస్తవ సమస్యలను కేవలం అధికారిక నివేదికలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయిలో ప్రజలతో, రైతు సంఘాలతో చర్చించి పరిస్థితిని అంచనా వేయాలని కోరారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన ఆర్థిక, వ్యవసాయ, ఉపాధి మరియు తాగునీటి సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న కరువు సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను కాపాడేందుకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు దొంద ప్రభాకర్,ఇప్ప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి, అరుణదయ రాష్ట ఉపాధ్యక్షులు మల్లన్న, నాయకులు పిట్టల తిరుపతి,కిష్టన్న, రమేష్, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, న్యాయ సేవలపై అవగాహన

### దివ్యాంగ విద్యార్థులు తమ హక్కులు,అవకాశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి నిష్క పాత్రుడు


గద్వాల సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)దివ్యాంగ విద్యార్థులు విద్యతో పాటు ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి నిష్క పాత్రుడు సూచించారు.శనివారం గద్వాల పట్టణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని అంధుల పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు,న్యాయ సేవలు,హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి నిష్క పాత్రుడు హాజరై విద్యార్థులతో మాట్లాడారు.దివ్యాంగ విద్యార్థులు విద్యతో పాటు భవిష్యత్తులో స్వయం ఉపాధి లేదా ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ప్రాధాన్యతను వివరించారు.ముఖ్యంగా దివ్యాంగజన్ కౌశల్ వికాస్, దివ్యాంగజన్ రోజ్గార్ సేతు కార్యక్రమాల ద్వారా దివ్యాంగులకు అందుబాటులో ఉన్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ,ఉపాధి అవకాశాలు,ఉద్యోగ సంబంధిత సేవలపై అవగాహన కల్పించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థద్వారా అమలు చేస్తున్న పథకాలు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయం, న్యాయ అవగాహన కార్యక్రమాలు , దివ్యాంగుల కోసం అందుబాటులో ఉన్న వివిధ సంక్షేమ పథకాల గురించి న్యాయమూర్తి వివరించారు.ప్రతి దివ్యాంగుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం, సంబంధిత సంస్థలు అందిస్తున్న విద్య,నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, సంక్షేమం మరియు న్యాయ సహాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు.న్యాయ సహాయం పొందేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారాల్సిన అవసరం లేదని,అర్హులైన వారికి న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్య,భవిష్యత్తు లక్ష్యాలు, ఆసక్తులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు తమ సందేహాలను, అవసరాలను తెలియజేయగా, వాటిపై తగిన అవగాహన కల్పిస్తూ వారి భవిష్యత్తు లక్ష్యాల సాధనకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.దివ్యాంగ విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలను పొందవచ్చని వివరించారు.సమాజంలో దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, సమాన అవకాశాల కల్పన మరియు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను చేరువ చేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగన్న, ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రచారాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి: మాజీ మంత్రి జోగు రామన్న



ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర):రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను సైతం వాడుకునే స్థాయికి బీజేపీ నాయకుల వ్యవహారశైలి దిగజారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జోగు రామన్న మండిపడ్డారు. శనివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం రాజకీయ ప్రచారాలకే పరిమితం కాకుండా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఆదిలాబాద్ అభివృద్ధిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ ˙ ఆర్మూర్ రైల్వే లైన్, జైనథ్, బేల ప్రాంతాల రైల్వే పనులపై స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని జోగు రామన్న ఆరోపించారు. ఆదిలాబాద్‌కు రావాల్సిన రైల్వే ఫిట్‌లైన్ పనులు మహారాష్ట్రకు తరలిపోవడానికి ఎంపీ, ఎమ్మెల్యేల వైఫల్యమే కారణమన్నారు. అమృత్ 2.0 కింద రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఎందుకు ముందుకు సాగడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, స్థానికంగా బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నప్పటికీ డబల్ ఇంజన్ సర్కార్ ద్వారా అభివృద్ధి ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. మోసపూరిత మాటలు కట్టబెట్టి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని హితవు పలికారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్ చందాల, నాయకులు రాజన్న, సెవ్వా జగదీష్, దమ్మపాల్, కొండ గణేష్, పండ్ల శ్రీనివాస్, బొట్టు రమేష్, మహేష్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ పట్టణంలో గణేష్ మండపాలను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష



ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) :ఆదిలాబాద్ పట్టణంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ సందర్శించారు.ఈ సందర్భంగా పలు మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని విఘ్నేశుని దర్శించుకున్నారు. భక్తులతో కలిసి పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గణేష్ మండపాల నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆదివాసీలు



ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ శాసనసభలో ఆదివాసి చట్టాలు, జీవోల అమలుపై గళం విప్పిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ఆదివాసీ సంఘాల నుంచి మద్దతు వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగా శనివారం కొమరం భీం కాలనీలో ఆదివాసీలు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ మాట్లాడుతూ.. శాసనసభలో జీవో నంబర్ 3 రద్దు అంశంతో పాటు షెడ్యూల్డ్ ప్రాంతాల ఆదివాసీల హక్కుల గురించి ఎమ్మెల్యే బలంగా ప్రస్తావించారని కొనియాడారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో స్థానిక ఆదివాసి యువతకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీఎంను కోరడం అభినందనీయమన్నారు. అలాగే ఫారెస్ట్, రెవెన్యూ సమస్యలు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర స్థానిక సమస్యలను ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అర్కా శేషారావు, ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోడం రేణుక, రాష్ట్ర కార్యదర్శి ఉయిక ఇందిరా, జిల్లా అధ్యక్షురాలు సోయం లలిత, వెడ్మ ముకుంద రావు, మండల అధ్యక్షులు, మడవి అనసూయ, చహకటి అనసూయ, వెడ్మ మనుకు బాయి, జనాభాయి, కొమరం భీం కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ సమీపంలో వ్యక్తి దారుణ హత్య

నంద్యాల ఉయ్యాలవాడ మండలం ఆర్.పాంపల్లె గ్రామ సమీపంలో శనివారం దారుణ హత్య ఘటన చోటు చేసుకుంది. ఉయ్యాలవాడకు వచ్చే రహదారిలో రామయ్య కోనేరు సమీపంలో మోటార్ సైకిల్ పై వ్యక్తి వెళ్తున్న చింతకుంట నాగార్జున అనే వ్యక్తిని దుండగులు అడ్డగించి కళ్ళల్లో కారం కొట్టి కత్తులతో పొడిచి హత్య చేసినట్లు స్థానికులు ఆరోపించారు. సమీపంలోని పంట పొలాల్లోకి తీసుకువెళ్లి కత్తితో హత్య గావించారు. మృతదేహంపై తీవ్ర గాయాలు ఉన్నాయి. ఘటనా స్థలాన్ని ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు సందర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# త్వరలో ప్రారంభం కానున్న ఆదిలాబాద్ ఐటీ టవర్: పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) :ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బట్టి సావర్గం సమీపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐటీ టవర్‌ను శనివారం జిల్లా కాంగ్రెస్ నేతలు సందర్శించి పరిశీలించారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేసిన ప్రకటనను నేతలు గుర్తుచేశారు. త్వరలోనే ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ ఐటీ టవర్ అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు మెరుగైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు లభించడంతో పాటు, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి మార్గం సుగమమవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్టేట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ కుమార్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, డీసీసీ జనరల్ సెక్రటరీ గౌలి సంజయ్, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, సీనియర్ నాయకులు డేరా కృష్ణ రెడ్డి, రుక్మ రెడ్డి తదితరులతో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి కసరత్తు ప్రారంభం

### డీనోవో పద్ధతిలో ఓటర్ల జాబితా..సెప్టెంబర్ 28 నుండి దరఖాస్తు స్వీకరణ
### నమోదు గడువు నవంబర్ 6..డిసెంబర్ 30న తుది జాబితా
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాల సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో) మహబూబ్‌నగర్ ˙ రంగారెడ్డిహైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.2027 మార్చిలో ఈ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కానున్న నేపథ్యంలో, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. సెప్టెంబర్ 28న ప్రజా ప్రకటన జారీ చేయడంతో పాటు, అక్టోబర్ 15న, అక్టోబర్ 25న వార్తాపత్రికల్లో ప్రజా ప్రకటనను పునఃప్రచురించనున్నట్లు తెలిపారు.నవంబర్ 6,2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం నవంబర్ 25, 2026న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు, క్లెయిమ్‌లు,అభ్యంతరాల పరిశీలన అనంతరం డిసెంబర్ 30, 2026న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈసారి ఓటర్ల జాబితాను కొత్తగా రూపొందిస్తున్నందున,గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా కొత్తగా ఫారం ˙ 18 దరఖాస్తు సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.అర్హత కలిగిన పట్టభద్రులు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఫారం ˙ 18లో ఆధార్ నంబర్ ఇవ్వడం తప్పనిసరి కాదని,అది పూర్తిగా స్వచ్ఛందమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆధార్ నంబర్ ఇవ్వలేదనే కారణంతో దరఖాస్తును తిరస్కరించరాదని తెలిపారు. ఆధార్ వివరాల గోప్యతను కాపాడుతూ,నిబంధనల ప్రకారం వివరాలను భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన తేదీలు,విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# జాతీయ లోక్‌అదాలత్‌లో జిల్లాకు నాలుగో స్థానం


### కోఆర్డినేషన్ సమావేశంలో అభినందించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కే. కళ్యాణ్ చక్రవర్తి



గద్వాల సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో శనివారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కే. కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. న్యాయపరమైన అంశాలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజలకు సత్వర న్యాయం అందించే విధానాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు.న్యాయశాఖతో పాటు పోలీస్, రెవెన్యూ తదితర శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై అధికారులు చర్చించారు.అనంతరం సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జోగులాంబ గద్వాల జిల్లా నాలుగో స్థానం సాధించడంపై ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కే. కళ్యాణ్ చక్రవర్తి లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడంలో సమన్వయంతో పనిచేసిన అధికారులు, సిబ్బంది కృషిని ప్రశంసించారు.జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కీలకంగా పనిచేసిన కోర్టు డ్యూటీ అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రిన్సిపల్ జిల్లా జడ్జ కే. కళ్యాణ్ చక్రవర్తి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు లోక్‌అదాలత్ లక్ష్యాలను సాధించేందుకు అంకితభావంతో విధులు నిర్వర్తించిన అధికారుల సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ సమావేశానికి జిల్లా అదనపు ఎస్పీ కే. శంకర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, గద్వాల డీఎస్పీ వై మొగిలయ్య, గద్వాల అలంపూర్ శాంతినగర్ సర్కిల్ ఆఫీసర్స్, తదితర అధికారులు హాజరయ్యారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 27న నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర)ఈ నెల 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో పర్యాటక శాఖ వివిధ కార్యక్రమాల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 27న నిర్వహించే ప్రపంచ దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపద పై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ,డిఐఈఓలకు సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 24వ తేదీన ఉదయం 6:00 గంటలకు హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాలు, 25వ తేదీన హనుమకొండ పద్మాక్షి జైన దేవాలయం, సిద్దేశ్వరాలయం వద్ద హెరిటేజ్ వాక్ ను పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని పేర్కొన్నారు. హెరిటేజ్ వాక్ లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. 26వ తేదీన ఉదయం 7 గంటలకు తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా చేపట్టే కార్యక్రమాలను ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా అటవీ శాఖ అధికారి ముకుంద రెడ్డి, డీఈవో గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహ రావు, అడిషనల్ డీఆర్డీఏ వెంకటేశ్వర్లు, జీడబ్ల్యూఎంసి సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఇరిగేషన్ ఈఈ మంగీ లాల్, డీఐఈవో గోపాల్, కేంద్ర పురావస్తు అధికారి అజిత్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్ రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వండి

### మంత్రి పొంగులేటికి సిపిఐ వినతి

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : హనుమకొండ నగరంలోని సర్వే నంబర్ 964,966, దీన్ దయాల్ నగర్,బంధం చెరువు,కోట చెరువు, ఇందిరమ్మ కాలనీల లో గత అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న సుమారు 1000 మంది నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ ప్రతినిధి బృందం శనివారం హైదరాబాదులోని మంత్రి పొంగులేటి నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కలిసి వినతి పత్రం అందజేశారు. సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు కిషోర్,అలకుంట్ల మల్లన్న, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు,జోగుదుర్గ,కనకం కావ్య తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ,ఇల్లు లేనటువంటి నిరుపేదలకు పట్టాలు ఇచ్చి పక్క గృహాలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24,25వ డివిజన్లు సింగపూర్, తాళ్లపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లో సింగరేణి జి ఏం. శ్రీనివాస్ తో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పర్యటించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డివిజన్ ప్రజలను నేరుగా కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి అన్నింటినీ త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని సమస్యకు పరిష్కారం చూపడమే నా లక్ష్యమని చెప్పారు.ఆయా కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ లలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాడమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, మున్సిపల్ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు బొడ్డు స్వప్న – తిరుపతి, తోట రజిత – శ్రీనివాస్, కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్, వాంకిడి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా,




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19:( విజన్ ఆంధ్ర)కాళేశ్వరం జోన్–1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్, వాంకిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు,కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్, పుష్పగుచ్చం అందించి డీఐజీకి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం పోలీస్ అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఐజీ, వాటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు.వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా భద్రపరచడంతో పాటు,వాటికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేసి సూచించారు.పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రికార్డులు,ఫైళ్లు, పత్రాలను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన తీవ్రమైన నేరాల కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళు ్ల,పెండింగ్‌లో ఉన్న విచారణ కేసులకు సంబంధించిన ఫైళ్లను డీఐజీ పరిశీలించారు. ఆయా కేసుల్లో దర్యాప్తు పురోగతి, కేసుల ప్రస్తుత స్థితి, నిందితుల అరెస్టులు,పెండింగ్‌లో ఉన్న కేసులు, పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలించి,వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని,నేరాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి,అన్ని ఆధారాలను సేకరించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, న్యాయస్థానాల్లో కేసుల పురోగతికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డీఐజీ సూచించారు. మహిళలు,బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రవల్లి లోని సర్వే నంబర్ 325 ప్రభుత్వ భూములకు నోటీసులు జారీ

### -రేపు తమ వద్ద ఉన్న ఆధారాలతో రావాలని రైతులకు ప్రభుత్వం ఆదేశం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి/మర్కుక్ సెప్టెంబర్ 19,విజన్ ఆంధ్ర):మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ప్రక్కల భూములపై రెవెన్యూ అధికారులు చేపట్టిన సర్వే నేపథ్యంలో శనివారం నాడు మర్కుక్ మండల తహసీల్దార్ కార్యాలయం నుండి ఎర్రవల్లి రైతులకు అధికారికంగా నోటీసులు జారీ చేసింది.రెండు రోజుల నుంచి 5 బృందాలుగా సర్వేయర్లు 388 ఎకరాల విస్తీర్ణంలో సర్వే చేస్తున్నారు.ప్రభుత్వ భూములు మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామం సర్వే నంబర్ 325 లో గల గైరాన్ ప్రభుత్వ భూమి,విస్తీర్ణం 388.05 గుంటలు సమగ్ర సర్వే / ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించుటకు సంబంధిత పట్టాదారులు / అనుభవదారులకు నోటీసు జారీ చేయుట గురించి జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి ప్రొసీడింగ్స్ నం. ఇా1/516/2026, తేదీ 17.09.2026, జిల్లా కలెక్టర్ ఆదేశాలు, సర్వే మరియు సరిహద్దుల చట్టం 1923 ప్రకారం పై సూచనలను అనుసరించి ఎర్రవల్లి గ్రామ పరిధిలోని రెవెన్యూ రికార్డు సెట్వార్ ప్రకారం సర్వే నం. 325లో గైరాన్ ప్రభుత్వ భూమిగా నమోదైన మొత్తం 388.05 గుంటల భూమికి సమగ్ర సర్వే / ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించబడునని నోటీసులో పేర్కొన్నారు.కావున పై భూమికి సంబంధించి పహాణీలో పట్టాదారులు అనుభవదారులుగా నమోదైన మీకు తెలియజేయునది ఏమనగా తేదీ 21.09.2026 రోజున మీ యొక్క భూమి వద్ద తగిన ఆధారాలతో తప్పనిసరిగా హాజరై మీ హద్దులను సర్వే అధికారులకు తెలుపగలరని తహసీల్దార్ నోటీసులో స్పష్టం చేశారు.ఈ నోటీసు ప్రతిని సంబంధిత రైతులకు అందజేయడంతో పాటు, జిల్లా కలెక్టర్ సిద్దిపేట, రెవెన్యూ డివిజనల్ అధికారి గజ్వేల్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారికి సమాచారం నిమిత్తం పంపించారు.అలాగే మండల సర్వేయర్,మండల గిర్దావర్,గ్రామ పాలనా అధికారి ఎర్రవల్లికి తామీల్ చేసి,గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు.ఈ నోటీసులతో ఎర్రవల్లిలో సర్వే మరింత ముమ్మరం కానుంది.

## ఎంపీల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎంపీల్యాడ్స్ పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం**



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 ( విజన్ ఆంధ్ర)ఎంపీల్యాడ్స్ నిధులతో జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీ లాడ్స్ )ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, టీజీఐడీసీ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులలో పురోగతిలో ఉన్నవాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగతా అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వారం రోజుల్లో ఎంపీల్యాడ్స్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ దేవిక చౌహాన్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, పంచాయతీరాజ్ ఈఈ రాజగోపాల్ రావు, డీఈలు శ్రీనివాస రావు, శిరీష, యుగంధర్, రామ్ దేవ్, కన్సల్టెంట్ టెక్నికల్ నరేందర్ రెడ్డి, టీజీఐడీసీ ఏఈ ఎండీ. అజీజ్ ఖాన్, పంచాయతీ రాజ్ ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై రెండో విడత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 19 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లాలోశ సమీకృతజిల్లాకార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో లిఇందిరమ్మ ఇళ్లు మరియు జలసిరిలి పనులపైన ఏంపిడిఓ, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... లిఇందిరమ్మ ఇళ్లులి రెండవ విడత లబ్ధిదారుల వివరాలను గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ యుద్ద ప్రతిపాదకన పూర్తి చేయాలని, వెరిఫై చేసిన తరవాత ఆ దస్త్రాలను కలెక్టరేట్ కి పంపించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలు వేగంగా నిర్మించుకుని గృహప్రవేశాలకు అయ్యేలాగా పని చెయ్యాలని ఏంపిడిఓ లను ఆదేశించారు.విబిజి రామ్ జి లో పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, కూలీల సంఖ్యను పెంచితేనే విబిజి రామ్ జి చేపట్టిన పనులను పూర్తి చేసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు.ఎల్ నీ నో ప్రభావం కనిపిస్తుందని అప్పుడప్పుడు అడపా దడపా కురిసే వర్షపు నీటినిఒడిసిపట్టుకునేందుకి జలసిరిలిపనులు తప్పనిసరిగా నిర్మించాలనిఆదేశించారు.జలసిరి పనుల్లో భాగంగా ఆయా మండలాల్లో చేపట్టిన ఫామ్ పౌండ్ నిర్మాణాలుఅనుకున్నంత స్థాయిలో పురోగతి లేదని అసహనం వ్యక్తం చేశారు. మండలాలకు ఇచ్చినా టార్గెట్ ఆధారంగా తప్పనిసరిగా ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలని, గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు, పల్లె ప్రకృతి వనాలులో ముందుగా ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు.భూమికలిగినఅధికారులు, కార్యాలయ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, సర్పంచ్, వార్డు సభ్యులు ప్రతి ఒక్కరూ ఫామ్ ఫౌండ్ నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముందుగా మండలాల్లోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్నిర్మించాలనిఆదేశించారు.జలసిరికార్యక్రమంలోఅందరినీభాగస్వాములను చేస్తూ నీటి సంరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షపునీటినిసంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని తెలిపారు. జలసిరి కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేసి జిల్లాను నీటి సంరక్షణలో ఆదర్శంగా నిలపాలని కోరారు.చేయూత పెన్షన్ల దరఖాస్తులను ఫీల్డ్ స్థాయి వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని ఏంపిడిఓ లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రమేష్, గృహనిర్మాణ శాఖ అధికారి భగవంత్ రావు, డిపీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణలో నర్సుల పాత్ర కీలకం

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు**

**-ఎండిఎస్ నర్సింగ్ కాలేజీలో ఐదో బ్యాచ్ స్నాతకోత్సవం**

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : గ్రామీణ, వెనుకబడిన వర్గాల ఆరోగ్య సంరక్షణలో నర్సుల పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) కె.కేశవరావు అన్నారు. శనివారం ఎండిఎస్, బన్సిలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఐదవ బ్యాచ్ బి.ఎస్సీ నర్సింగ్ స్నాతకోత్సవాన్ని నిర్వహించింది. ఈ బ్యాచ్‌లో 50 మంది విద్యార్థులు పట్టభద్రులయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన కేశవరావు మాట్లాడుతూ నర్సింగ్ అనేది కరుణ, ధైర్యం, సేవతో కూడిన వృత్తి అని పేర్కొన్నారు. మహిళా దక్షతా సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో ఎం.ఎస్సీ నర్సింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గౌరవ అతిథులుగా కిమ్స్ హాస్పిటల్స్ జీఐ, హెచ్‌పిబి సర్జరీ సీనియర్ కన్సల్టెంట్, అకడమిక్ డైరెక్టర్ ప్రొ.డా. ఆర్.ఎ.శాస్త్రి, యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మర్దా పాల్గొన్నారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**-మంచి స్పర్శ చెడు స్పర్శ,పోక్సో చట్టం, బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**-ప్రవర్తనలో మార్పులను గుర్తించి సకాలంలో స్పందించాలి**

**-ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్-19(విజన్ ఆంధ్ర)పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు. పిల్లల్లో వచ్చే ప్రవర్తనా మార్పులను ఉపాధ్యాయులు నిశితంగా గమనించి, సమస్యలను ముందుగానే గుర్తించి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో శనివారం ‘మిషన్ బాల సురక్ష’ శిక్షా, న్యాయ 2026’లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు పిలల హక్కులపై నిర్వహించిన వన్‌డే సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కె. స్వప్నరాణి, డీసీపీ రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సునీత కుంచాల మాట్లాడుతూ.. పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం పాఠశాలలో ఉపాధ్యాయులతో గడుపుతారని తెలిపారు. తల్లిదండ్రులతో చెప్పుకోలేని సమస్యలను కూడా కొన్నిసార్లు ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నియమించినట్లు చెప్పారు.పిల్లలపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు వారికి రక్షణ కల్పించడంలో ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరించాల్నారు. బాలలపై నేరాలకు పాల్పడేవారిలో వారికి తెలిసినవారు ఉండే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోక్సో చట్టం, బాలురు, బాలికలకు ఉన్న చట్టపరమైన రక్షణలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.పిల్లలు అకస్మాత్తుగా మౌనంగా ఉండటం, చురుగ్గా లేకపోవడం వంటి ప్రవర్తనా మార్పులను ఉపాధ్యాయులు గుర్తించాలని జడ్జి సూచించారు. శరీర మార్పులు, లైంగిక అంశాలు, మంచి స్పర్శ ▪ చెడు స్పర్శపై తల్లిదండ్రులు పిల్లలతో ఇంటి నుంచే అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థుల స్నేహితుల వలయాన్ని కూడా ఉపాధ్యాయులు గమనించాలని చెప్పారు.డీసీపీ రాంరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కీలకమన్నారు. 6, 7, 8వ తరగతుల విద్యార్థుల్లోనూ కొన్ని రకాల వ్యసనాల ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగంపై అనుమానాలు లేదా సంకేతాలు కనిపిస్తే వెంటనే 112కు సమాచారం అందించి చర్యలు చేపట్టాలని తెలిపారు.చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లిన అనంతరం తోటి ఉపాధ్యాయులకు బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం సాధన సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన ‘జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్’ పోస్టర్‌ను జిల్లా జడ్జి సునీత కుంచాల ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్‌చార్జి) వి. హన్మంతు, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జితేందర్, లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ రజిత, న్యాయ, పోలీస్, విద్యాశాఖ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వమే భవిష్యత్తును నిర్ణయిస్తుంది

**ఎన్ఐటీ వరంగల్ విద్యార్థులకు టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా ఎండీ సంతోష్ కుమార్ పిలుపు**

**24వ స్నాతకోత్సవం తొలిరోజు 930 మంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు, 22 మంది ఎగ్జిట్ డిగ్రీ విద్యార్థులకు పట్టాల ప్రదానం**

**గ్రాడ్యుయేట్లను వ్యక్తిగతంగా అభినందించిన బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి**




హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర)నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ 24వ స్నాతకోత్సవం రెండు రోజుల కార్యక్రమంగా అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైంది. స్నాతకోత్సవం తొలిరోజైన సెప్టెంబర్ 19న 930 మంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు, 22 మంది ఎగ్జిట్ డిగ్రీ విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. సెప్టెంబర్ 20న పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నారు.కార్యక్రమానికి టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా, ఎన్ఐటీ వరంగల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి గౌరవ అతిథిగా, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుది హాజరయ్యారు.అకడమిక్ ప్రొసెషన్‌తో ప్రారంభమైన స్నాతకోత్సవం అకడమిక్ ప్రొసెషన్, జాతీయ గీతంతో స్నాతకోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి 24వ స్నాతకోత్సవాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుది స్వాగత ప్రసంగం, స్నాతకోత్సవ నివేదికను సమర్పించారు. అనంతరం చైర్‌పర్సన్, ముఖ్య అతిథి ప్రసంగాలు, గౌరవ డిగ్రీల ప్రదానం, అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీల ప్రదానం, పతకాలు మరియు అవార్డుల ప్రదానం జరిగాయి.విద్యార్థులు జ్ఞానంతో పాటు విలువలను కూడా జీవితంలో ఆచరించాలి: ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుదిస్నాతకోత్సవ నివేదికను సమర్పించిన ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుది, స్నాతకోత్సవం విద్యార్థుల జ్ఞానం, పట్టుదల, విజయాలను జరుపుకునే సందర్భమే కాకుండా, వారి జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది పలికే ఘట్టమని అన్నారు.సంస్థలో విద్యా, పరిశోధన, ఆవిష్కరణలు మరియు మౌలిక వసతుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. 2026▪27 విద్యా సంవత్సరంలో క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, మెటీరియల్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల్లో కొత్త ఎం.టెక్ కార్యక్రమాలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ విభాగంలో బీటెక్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్‌లో ఎం.ఏ. కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. బీటెక్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్‌ను తప్పనిసరి చేసినట్లు పేర్కొన్నారు.పరిశోధన రంగంలో 162 పరిశోధనా ప్రాజెక్టులకు సుమారు రూ.53.63 కోట్ల నిధులు లభించాయని, 2025▪26లో 1,771 పరిశోధనా వ్యాసాలు, 617 కాన్ఫరెన్స్ పేపర్లు, 123 బుక్ చాప్టర్లు ప్రచురితమయ్యాయని తెలిపారు. ఈ కాలంలో 36 పేటెంట్లు మంజూరు కాగా, 98 పేటెంట్లు దాఖలయ్యాయని వివరించారు.సంస్థలో దాదాపు రూ.900 కోట్ల విలువైన మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కొత్త హాస్టళ్లు, లెక్చర్ హాల్ కాంప్లెక్సులు, అకడమిక్ బ్లాక్, 2,500 సీట్ల ఓపెన్ యాంఫిథియేటర్, 500 సీట్ల క్యాఫెటీరియా, నార్త్▪సౌత్ అండర్‌పాస్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు ఇందులో భాగమని చెప్పారు.ప్లేస్‌మెంట్లలో అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల్లో 93.94 శాతం, పీజీ విద్యార్థుల్లో 80.78 శాతం మంది ఉద్యోగాలు పొందారని, అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు సగటు వేతనం రూ.18.54 లక్షలు, అత్యధిక దేశీయ ప్యాకేజీ రూ.1.27 కోట్లు నమోదైందని తెలిపారు.విద్యార్థులు “థింక్ బోల్డ్లీ , లెర్న్ కంటిన్యూస్లీ , ఇన్నోవేట్ ఫీర్లెస్లీ , లీడ్ ఎత్తికల్లి , సర్వ్ హ్యూమానిటీ ” అనే ఐదు సూత్రాలను తమ జీవితంలో ఆచరించాలని ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుది సూచించారు. “ఈ రోజు నీట్ వరంగల్ మీకు ఒక డిగ్రీని అందిస్తోంది. రేపు ప్రపంచం దానితో మీరు ఏమి చేస్తారో అడుగుతుంది” అని ఆయన అన్నారు.ఏఐ యుగంలో ఇంజనీర్ పాత్ర మరింత కీలకం” ▪ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి

నీట్ వరంగల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి “ది రోల్ అఫ్ ది ఇంజనీర్ ఇన్ ది ఏఐ ఎరా ” అనే అంశంపై ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా మారుతున్న ప్రపంచంలో ఇంజనీర్ల బాధ్యతలు మరింత విస్తరిస్తున్నాయని అన్నారు.ఏఐతో కలిసి పనిచేయడం, తమ డొమైన్‌లో ప్రావీణ్యాన్ని కొనసాగించడం, భారతదేశానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు పరిష్కారాలు అందించడం, జీవితాంతం నేర్చుకోవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు నమ్మకాన్ని నిర్మించుకోవడం, వైఫల్యాలను స్వీకరించడం, విలువలను కాపాడుకోవడం, సమాజానికి తిరిగి సేవ చేయడం వంటి అంశాలు కూడా విద్యార్థుల భవిష్యత్ ప్రయాణంలో కీలకమని పేర్కొన్నారు.డిగ్రీలు అందుకున్న ప్రతి విద్యార్థిని డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి వ్యక్తిగతంగా అభినందించడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వ్యక్తిత్వమే భవిష్యత్తును నిర్ణయిస్తుంది”: సంతోష్ కుమార్ ముఖ్య అతిథి, టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సంతోష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, “క్యారెక్టర్ ఈజ్ ఫేట్ ” అని పేర్కొన్నారు.

టెక్నికల్ నైపుణ్యాలు, డిగ్రీలు, రెజ్యూమ్ ఒక వ్యక్తి కెరీర్‌కు అవసరమైన “సాఫ్ట్‌వేర్” అయితే, వ్యక్తిత్వం, నిజాయితీ, విశ్వసనీయత, ఇతరుల పట్ల వ్యవహరించే తీరు వంటి విలువలు “హార్డ్‌వేర్” వంటివని ఆయన వివరించారు.తమపై ఆధారపడినవారితోనే కాకుండా, తమకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేని వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తామన్నదే వ్యక్తిత్వానికి ముఖ్యమైన కొలమానమని అన్నారు. వైఫల్యాలకు బాధ్యత తీసుకోవడం, ఒత్తిడిలో పట్టుదలతో ముందుకు సాగడం, నిరంతరం నేర్చుకోవడం వంటి లక్షణాలను విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు.

సెమీకండక్టర్ పరిశ్రమలోని “ఎఱవశ్రీస” ఉదాహరణను ప్రస్తావిస్తూ, వైఫల్యాల నుంచి నేర్చుకుని మెరుగుపడటం విజయానికి అవసరమని వివరించారు. పట్టా పొందడం నేర్చుకునే ప్రయాణానికి ముగింపు కాదని, జీవితాంతం కొనసాగాల్సిన అభ్యాసానికి అది ఒక ప్రారంభ దశ మాత్రమేనని అన్నారు.

సాంకేతికతను కేవలం వ్యాపార అవసరాల కోసం కాకుండా సమాజంలోని వాస్తవ సమస్యలను పరిష్కరించేందుకు వినియోగించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మైక్రోగ్రిడ్లు, వ్యవసాయ సెన్సర్లు, సురక్షితమైన తాగునీరు వంటి సమస్యలకు ఆవిష్కరణల ద్వారా పరిష్కారాలు అందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.సిద్ధి బార్పుటేకు డైరెక్టర్ గోల్డ్ మెడల్అండర్‌గ్రాడ్యుయేట్ విభాగంలో సమగ్రంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిద్ధి బార్పుటేకు డైరెక్టర్ గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు.అదేవిధంగా వివిధ బీటెక్ విభాగాల్లో రోల్ ఆఫ్ ఆనర్ గోల్డ్ మెడల్స్‌ను ప్రదానం చేశారు.

సివిల్ ఇంజినీరింగ్: ప్రియాంశు కుమార్ సింగ్

ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్: నాలజాల జోషిత్

మెకానికల్ ఇంజినీరింగ్: వలుస రఘువరన్

ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్: దొండపాటి లోకేశ్వర్

మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్: మదగాని సాత్విక్

కెమికల్ ఇంజినీరింగ్: సిద్ధి బార్పుటే

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్: జయంతి అన్ను


బయోటెక్నాలజీ: అమన్ అబ్దుల్సమద్ ఇనామ్దార్

ఉత్తమ బీటెక్ ప్రాజెక్ట్‌కు అవార్డు

మెకానికల్ ఇంజినీరింగ్‌కు చెందిన మిస్ బుద్ధ జేష్వంతి రూపొందించిన “ఎక్స్పిరిమెంటల్ ఇన్వెస్టిగేషన్స్ ఆన్ ఏ కంపెక్ట్ డ్యూయల్ సెల్ పాసివే డిఎంఎఫ్సి అండ్ స్టాక్ డిజైన్ ఫర్ పవర్ జనరేషన్ ” ప్రాజెక్ట్‌కు బెస్ట్ బి .టెక్ ప్రాజెక్ట్ అవార్డు లభించింది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రొఫెసర్ జి. నాగ శ్రీనివాసులు మార్గదర్శకత్వం వహించారు.ఇద్దరు ప్రముఖులకు గౌరవ డిగ్రీలుస్నాతకోత్సవం సందర్భంగా ఇద్దరు ప్రముఖులకు గౌరవ డిగ్రీలను ప్రదానం చేశారు.ఏవియేషన్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ రంగాల్లో ఆటోమేటిక్ కంట్రోల్ టెక్నాలజీల వినూత్న వినియోగానికి చేసిన విశిష్ట సేవలకు డా. పి.కె. మెనన్కు డాక్టర్ ఆఫ్ సైన్స్ (డి . ఎస్సీ .) గౌరవ డిగ్రీ ప్రదానం చేశారు.భారతదేశ సెమీకండక్టర్ రంగ అభివృద్ధికి సాంకేతిక నాయకత్వం ద్వారా చేసిన విశిష్ట కృషికి మైక్రాన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆనంద్ రామమూర్తికి గౌరవ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ( పీహెచ్డీ .) డిగ్రీని ప్రదానం చేశారు.తొలిరోజు కార్యక్రమాలు గోల్డ్ మెడలిస్ట్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయాండ్స్ ప్రతిజ్ఞ చేయడంతో ముగిశాయి. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు అకడమిక్ ప్రొసెషన్ నిష్క్రమణతో కార్యక్రమం ముగిసింది.సెప్టెంబర్ 20న పీజీ, పీహెచ్‌డీ డిగ్రీల ప్రదానం 24వ స్నాతకోత్సవం రెండో రోజైన సెప్టెంబర్ 20న పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా బెస్ట్ పిహెచ్డి తీసిస్ , బెస్ట్ ఎం .టెక్ డిస్సెరటేషన్ అవార్డులతో పాటు పీజీ విద్యార్థులకు రోల్ ఆఫ్ ఆనర్ గోల్డ్ మెడల్స్‌ను కూడా ప్రదానం చేయనున్నారు.

## మంచిర్యాల బస్టాండ్ పునరుద్ధరణకు చర్యలు

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల పట్టణ ప్రజలు, ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని మంచిర్యాల బస్టాండ్ పునరుద్ధరణ పనులపై మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంబంధిత అధికారులతో కలిసి బస్టాండ్‌ను పరిశీలించారు.బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు, పునరుద్ధరణ పనులపై అధికారులతో చర్చించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల లో దాదాపు 20 కోట్ల రూపాయలతో ఆధునీకరణ బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అంతేకాకుండ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా నూతన అత్యాధునిక ఆధునికరణ బస్టాండ్ ఏర్పాటు చేయడం కోసం పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బస్టాండ్ లో ఫ్లాట్ ఫామ్ లు తక్కువగా ఉండటం, పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేకపోవడం ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ఆధునికరణ బస్టాండ్ నిర్మాణం కోసం రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం మూలంగా ఆర్టీసీ ఉన్నతాధికారులను మంచిర్యాల పర్యవేక్షణ కోసం పంపించడం జరిగిందన్నారు. బస్ డిపో నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కోసం పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఈ డి పి. సొలొమాన్, ఆర్టీసీ ఈడీ రాజశేఖర్, ఆదిలాబాద్ ఆర్ ఎం, డి విజయ్ భాను,డిప్యూటీ ఆర్ ఎం మల్లేశయ్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్ జన్మదిన వేడుకలు

బోడుప్పల్,సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకుడు పి. రాహుల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాహుల్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు రాహుల్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్, అంబాల అరవింద్ గౌడ్,అనిల్, నాగరాజ్, గౌతమీనగర్ కాలనీ అధ్యక్షుడు సారయ్య,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన, పరిశ్రమల మధ్య వారధిగా సీఐఐ-జీబీసీ



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : శక్తి సామర్థ్యం, సుస్థిరత రంగాల్లో పరిశోధనను పరిశ్రమల ఆచరణాత్మక అవసరాలతో అనుసంధానించేందుకు సీఐఐ-గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ-జీబీసీ) జాతీయ స్థాయి వేదికను ఏర్పాటు చేస్తోందని ఐఐ-జీబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.వెంకటగిరి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన 25వ సిఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026లో ‘తక్కువ కార్బన్ టెక్నాలజీలు, శక్తి సామర్థ్యం‘పై 40కి పైగా పరిశోధనా పత్రాలు అందగా, 18 పత్రాలను ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు తెలిపారు. పారిశ్రామిక డీకార్బనైజేషన్, పునరుత్పాదక శక్తి, బయోఫ్యూయల్స్, సిమెంట్, సర్క్యులర్ ఎకానమీ, ఏఐ తదితర అంశాలపై పరిశోధనలు ప్రదర్శనలు జరిగాయన్నారు. పరిశోధనలను పైలట్లు, పరిశ్రమ భాగస్వామ్యాలు, ప్రాజెక్టులుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. జ్యూరీ సభ్యులు ప్రొ.జ్యోతిర్మయ్ మాథుర్, ప్రొ.మోరపాకల శ్రీనివాస్, ప్రొ.విజయలక్ష్మి తాటిపర్తి తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్‌లో యువతకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ

**ఈ నెల 28 నుంచి తరగతులు ప్రారంభం**
**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సహకారంతో నిర్వహణ**
**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర) : పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సహకారంతో ఉచిత ప్రీ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ నెల 28వ తేదీ సోమవారం నుంచి నిర్మల్‌లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ సబ్జెక్టులపై శిక్షణ, పరీక్షల విధానంపై అవగాహనతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించి బయోడేటాను సమర్పించి శిక్షణలో అడ్మిషన్ పొందాలని ఎస్పీ సూచించారు. శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిర్మల్ జిల్లా యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

# చేనేత సొసైటీ లో జరిగిన 51కోట్లఅవినీతిపైలోకాయుక్తకు పిర్యాదు!



నారాయణపేట, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) నారాయణ పేట జిల్లా కేంద్రంలోని చేనేత సొసైటీలలో జరిగినరూ. 51కోట్ల అక్రమ లావాదేవీలపై తక్షణమే విచారణ జరిపించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి హైందవి రెడ్డి,బహుజన్ సమాజ్ పార్టీ ( బి.ఎస్.పి ) నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్, సీఐటీయు జిల్లా కార్యదర్శి బాల్ రామ్,చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కెంచె నారాయణ శనివారం నాడు హైదరాబాద్ లోని లోకాయుక్తలో పిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో సుమారుగా 5వేల మంది చేనేత కార్మికులకు అన్యాయం జరుగుతుంటే జిల్లా అధికార యంత్రాంగశీ పూర్తిగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జౌళి శాఖ అధికారులపై హై కోర్టు అక్రమ లావాదేవీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించినా జిల్లా కలెక్టర్ జౌళి శాఖ అధికారుల నుండి కనీస స్పందన లేదన్నారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును లూటీ చేసి,కార్మికులకు అన్యాయం జరుగుతుంటే స్థానిక ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ లావాదేవీలపై విచారణ జరిపి,సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులపై చర్యలు తీసుకొనిరూ. 51 కోట్ల రూపాయల డబ్బులను రికవరీ చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

# భారీగా రద్దు చేసిన పాత కరెన్సీ పట్టివేత

వరంగల్ కాజీపేటలో భారీగా రద్దు చేసిన పాత కరెన్సీ పట్టిపడింది. రూ. 1.38 కోట్లకు పైగా డీమోనిటైజ్డ్ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ చలామణికి యత్నించిన 8 మందిని పోలీసులు అరెస్ట్ చేసారు. పాత రూ. 500, రూ. 1,000 నోట్లను అక్రమంగా చలామణి చేసేందుకు 8 మంది సభ్యుల ముఠా ప్రయత్నించింది. నిందితుల వద్ద నుంచి రూ. 1,38,50,000 విలువైన రద్దు చేసిన పాత కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. రూ. 6 వేల ఒరిజినల్ కరెన్సీ, 10 సెల్ఫోన్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. వాహనాల తనిఖీలలో ముఠా పట్టుబడింది.

# అభివృద్ధి పనుల పేరుతో ఓవర్‌లోడ్ టిప్పర్ల బీభత్సం

- రాత్రింబవళ్లు దూసుకెళ్తున్న వాహనాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు..!
- డస్ట్ గ్రావెల్‌కు పట్టా కట్టకుండానే రవాణా..!
- కళ్లల్లో దుమ్ముతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు..!
- కొత్తగా వేసిన రోడ్లు పది రోజులు కాకముందే ధ్వంసం..
- అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు..? అనుమానాలు..! ఓవర్‌లోడ్ వాహనాలపై చర్యలు ఎప్పుడంటున్న ప్రజలు..!



చింతకాని సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర అభివృద్ధి పనుల పేరుతో మండలంలోని పలు గ్రామాల మీదుగా లారీలు టిప్పర్లు రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం రాకపోకలు సాగిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఓవర్‌లోడ్‌తో వాహనాలు తిరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇంత భారీ బరువుతో వాహనాలు నిరంతరం తిరగడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని వాహనదారులు రైతాంగం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరోవైపు డస్ట్ గ్రావెల్‌ను వాహనాల్లో తరలించే సమయంలో కనీసం పట్టాలు కట్టకుండా రోడ్లపైకి తీసుకువస్తున్నారని దీంతో గాలి వీచినప్పుడు దుమ్ము ధూళి ఎగిరి వాహనదారుల కళ్లల్లో పడుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతాంగం వాపోతోంది కళ్లల్లో దుమ్ము పడటంతో ద్విచక్ర వాహనదారులు ఒక్కసారిగా వాహనాలపై నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు డస్ట్ రవాణాలో కనీస భద్రతా చర్యలు పాటించకపోవడంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రహదారులు అధిక బరువుతో తిరుగుతున్న వాహనాల కారణంగా నాణ్యత కోల్పోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొత్తగా నిర్మించిన రోడ్లు పట్టుమని పది రోజులు కూడా గడవకముందే భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతింటున్నాయని వాహనదారులు రైతాంగం ప్రజాప్రతినిధులు చెబుతున్నారు ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు నిర్మిస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్ వాహనాల రాకపోకలతో వాటి ప్రయోజనం లేకుండా పోతోందని వారు అంటున్నారు ఇంత భారీ స్థాయిలో ఓవర్‌లోడ్ వాహనాలు రాత్రి పగలు తేడా లేకుండా తిరుగుతున్నప్పటికీ ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి చింతకాని పోలీస్ అధికారులు సైతం భారీ వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు గతంలో కూడా భారీ వాహనాల కారణంగా ప్రమాదాలు జరిగిన ఘటనలను గుర్తుచేస్తున్న గ్రామస్తులు ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి చింతకాని మండలంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు నిబంధనలు ఉల్లంఘిస్తున్న లారీ యజమానులు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడంతో పాటు డస్ట్ గ్రావెల్‌ను పట్టాలు కప్పి మాత్రమే రవాణా చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న రహదారులను కాపాడేందుకు నిర్దేశిత బరువు పరిమితిని కచ్చితంగా అమలు చేయడంతో పాటు వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని వాహనదారులు రైతాంగం ప్రజలు కోరుతున్నారు...


# బిజ్వార్ నుండికొత్తపల్లిబీటీ రోడ్డుత్వరగాపూర్తిచేయండి



ఊట్కూర్, సెప్టెంబర్ 19 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామం నుండి కొత్తపల్లి గ్రామం వరకు ఏడాది క్రితం కంకర వేసి తారు రోడ్డు వేయడం మరిచారని పనులు త్వరగా పూర్తి చేయాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఏడాది క్రితం డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదుగా కోటి 90 లక్షల రూపాయల నిధులతో అభ్యర్థి రోడ్డును ప్రారంభించారని కాంట్రాక్టర్ కేవలం కంకర వేసి అలాగే వదిలేయడంతో సుమారు ఏడాదిగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు,రహదారి నిర్మాణం చేపడుతున్న గుత్తేదారులను తక్షణమే కంకరపై బీటీ రోడ్డును వేసి వాహనదారుల ఇక్కట్లను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ఇరు గ్రామాల ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

# జీవో 97 పై సమగ్ర సమీక్ష పూర్తయ్యే వరకు ఎలాంటి చర్యలు వద్దు


## కేకే కమిటీకి టీఆర్ఎస్ అధ్యయన కమిటీ నివేదిక



నిజామాబాద్ సెప్టెంబర్19:( విజన్ ఆంధ్ర)కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97 కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు, విద్యావ్యవస్థకు జరిగే నష్టాలపై అధ్యయనం కోసం తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత నియమించిన అధ్యయన కమిటీ తన రిపోర్ట్ ను కమిటీ చైర్మన్ కె. కేశవరావుకు అందజేసింది. దాదాపు పది రోజులు పాటు కమిటీ సభ్యులు ఈ అంశంపై అధ్యయనం చేసి నివేదిక తయారు చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులతో పాటు విద్యారంగ ప్రముఖులతో మాట్లాడి... ప్రభుత్వం ఇచ్చిన జీవో కారణంగా వచ్చే నష్టాలను నివేదికలో పొందుపరిచారు. ఈ అంశంపై సమగ్ర సమీక్ష పూర్తయ్యే వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోరుతూ కమిటీ తరఫున పలు రికమండేషన్లు చేశారు. ప్రభుత్వానికి కమిటీ చేసిన రికమండేషన్లుఈ జీవో పై సమగ్ర సమీక్ష పూర్తయ్యే వరకు తదుపరి చర్యలను నిలిపివేయాలిఅప్పటివరకు ప్రస్తుతం ఉన్న సాంకేతిక విద్యా విధానం మరియు ఫీజు వ్యవస్థ పరిధిలోనే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలిప్రస్తుతం ఉన్న డిప్లొమా అర్హతల గుర్తింపును, అలాగే జుజుజు, లాటరల్ ఎంట్రీతో సహా ఉన్నత విద్య కోసం ఉన్న అన్ని మార్గాలను రక్షిస్తామని స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వాలిపాలిటెక్నిక్ విద్య సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలి. విద్యార్థుల ఫీజులను ఇష్టానుసారంగా పెంచొద్దు ప్రస్తుతం అమల్లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు ఇచ్చే ప్రయోజనాలు యథాతథంగా కొనసాగించాలి పాలిటెక్నిక్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి వారి క్యాడర్, ప్రమోషన్లు, సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగ భద్రత ఇవ్వాలి (ప్రమోషన్లు) మరియు ఉద్యోగ భద్రతతో సహా పూర్తి సేవా రక్షణ కల్పించాలిపాలిటెక్నిక్ భూములు, భవనాలు, (లాబ్స్) తో సహా ఇతర ఆస్తులకు సంబంధించి చట్టపరమైన అనుమతులు లేకుండా వాణిజ్య, ప్రైవేట్ ప్రయోజనాల కోసం మళ్లించొద్దునివేదిక అందజేసిన వారిలో కమిటీ సభ్యులు నరేశ్ ప్రజాపతి, ధరణి రాణి, సురభి ఉన్నారు.. కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, ఉదరి చంద్రమోహన్ గౌడ్, కోట్ల మహేందర్ రెడ్డితో కలిసి నివేదిక సర్పించిన సభ్యులు రిపోర్ట్ సిద్ధం చేశారు

# ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు

## పాల్గొన్న కలెక్టర్, సీపీ



నిజామాబాద్, సెప్టెంబర్ 19 :(విజన్ ఆంధ్ర )వినాయక చవితి వేడుకల్లో ˏాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు గణనాథుడిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ట్రేసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి అన్న ప్రసాద వితరణ గావించగా, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్ సహకారం అందించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ప్రశాంత్, భాస్కర్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రాజెక్టులతో సాగునీటి భరోసా

**రైతులకు జీవనాధారం ప్రాజెక్టులు**
**పేర్లు కాదు.. ప్రయోజనాలే ముఖ్యం**
**బీఆర్ఎస్ విమర్శలకు విప్ విజయరమణ కౌంటర్**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర):కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతాంగానికి అండగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా సాగునీటి వనరులను అభివృద్ధి చేసి రైతులకు వ్యవసాయంపై భరోసా కల్పించారని శనివారం శాసనసభలో తన గళం వినిపించారు. ఏళ్ల క్రితం చేపట్టిన సాగునీటి పనుల ఫలితాలు ప్రస్తుతం పంట పొలాల్లో కనిపిస్తున్నాయని తెలిపారు. సాగునీరు అందుబాటులోకి రావడంతో వ్యవసాయ విస్తీర్ణం పెరగడంతో పాటు రైతు కుటుంబాలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతోందన్నారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటే మరింత మంది రైతులకు సాగునీటి ప్రయోజనం అందుతుందని చెప్పారు. రైతు సంక్షేమంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని స్పష్టం చేశారు. పాత ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించడంతో పాటు అవసరమైన చోట ఆధునీకరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టులు కేవలం నిర్మాణాలు కాకుండా రైతుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే వనరులని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు విజయరమణ రావు కౌంటర్ ఇచ్చారు. ప్రాజెక్టుల పేర్లు చెప్పడం కంటే వాటి ద్వారా రైతులకు వాస్తవంగా ఎంత నీరు అందింది, ఎంత భూమికి సాగునీటి భరోసా ఏర్పడిందన్నదే ముఖ్యమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన కొన్ని కీలక సాగునీటి ప్రాజెక్టులపై ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ పనులు, వినియోగం, నీటి పంపిణీ అంశాలను ప్రస్తావిస్తోంది. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండగా, ప్రాజెక్టుల పనితీరును రైతులకు అందుతున్న వాస్తవ ప్రయోజనాల ఆధారంగానే అంచనా వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. గత ప్రభుత్వ హయాంలో భారీగా నిధులు ఖర్చు చేసినా కొన్ని ప్రాజెక్టులు ఆశించిన సాగునీటి ప్రయోజనాలను పూర్తిగా అందించలేదని మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా విజయరమణ రావు ప్రస్తావించారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా ప్రాజెక్టుల వారీగా నీటి వినియోగం, సాగునీటి విస్తీర్ణం, రైతులకు అందుతున్న ప్రయోజనాలపై స్పష్టమైన లెక్కలు ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. రైతుల ప్రయోజనమే ప్రాధాన్యంగా సాగునీటి వనరుల పరిరక్షణ, సమర్థ వినియోగంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని స్పష్టం చేశారు.

# మంచిర్యాల తహసీల్దార్ ఫోన్ నంబర్ "గల్లంతు"





ˏమంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల మండల పరిధిలోని ప్రజలకు అత్యంత అందుబాటులో ఉండాల్సిన తహసీల్దార్ అధికారి ఫోన్ నంబర్ పనిచేయకపోవడం (గల్లంతవ్వడం) తో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ సమస్యలు, ధరణి/భూ సంబంధిత అర్జీలు, కుల-ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, అత్యవసరమైన పరిణామాలపై అధికారులను సంప్రదించాలనుకునే వారికి తీవ్ర నిరాశే ఎదురవుతోంది. ప్రభుత్వ తహసిల్దార్ కార్యాలయం బోర్డులలో ఉన్న తహసీల్దార్ ఫోన్ నంబర్‌కు కాల్ చేస్తే అది ఆంధ్రాలోని ఒక మహిళకు కేటాయించ బడిందని సదరు మహిళ పేర్కొంటున్నారు. ఇది తహసిల్దార్ నెంబర్ కాదు మీరు డ్రామాలు చేస్తున్నారా మీ మీద పోలీస్ కేసు పెడతానని ఆమె విసిగిపోయి దురుసుగా మాట్లాడడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందిఅత్యవసర సమయాల్లో లేదా దూర ప్రాంతాల నుంచి మండల కార్యాలయ వచ్చేవారికోసం టెంపరరీగా సమాచారం కోసం అక్కడ ఉన్న సిబ్బంది నెంబర్లను తాసిల్దార్ కార్యాలయం బోర్డుపై అతికించారు. అత్యవసర సమయాల్లో దూర ప్రాంతాల నుంచి తహసిల్దార్ కు కాల్ చేస్తే అక్కడున్న సిబ్బంది ఫోన్ లిఫ్ట్ చేస్తున్నారు, సామాన్య ప్రజలకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లభించడం లేదు. ˏకాబట్టి తక్షణమే ఏమ్మార్వో ఫోన్ నంబర్ ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకమైన రెవెన్యూ శాఖ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, గల్లంతైన ఫోన్ నెంబర్ స్థానంలో పనిచేసే అధికారి నంబర్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా ఉన్నతాధికారులను, కలెక్టర్ కు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొండపాక మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లాప్రతినిధి 19 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు సమయ వేళలు పాటిస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రి రోగులకుఎల్లప్పుడూఅందుబాటులోఉంటూ మెరుగైనవైద్య సేవలుఅందించాలని వైద్య సిబ్బంది ఆదేశించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మలేరియా, డెంగ్యూ కేసులు వివరాలను ఏఎన్ఎం, సూపర్ వైజర్లతో ఎల్లప్పుడుతెలుసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అలాగే మెడిసిన్, వివిధ సామాగ్రిని ఆసుపత్రిలో ఎక్కువ మొత్తంలో ఉంచుకోవాలనిఆదేశించారు. ప్రతివారం నిర్వహించే శానిటేషన్ డ్రైవ్ లో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు సీజనల్ వ్యాధులకు గురికాకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# బోడుప్పల్ సర్కిల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

## నోటీసుల పంపిణీ,ఫారాల స్వీకరణ తీరును పరిశీలించిన కీసర ఆర్డీఓ నల్లా వెంకట్ రెడ్డి



బోడుప్పల్,సెప్టెంబర్19(విజన్ ఆంధ్ర (ప్రతినిధి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి కమలానగర్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియను కీసర ఆర్డీఓ నల్ల వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను ఆర్డీఓకు వివరించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాల సేకరణ,నోటీసుల పంపిణీ, పూర్తి చేసిన ఫారాల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమలానగర్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన నోటీసులు అందజేస్తున్న తీరును ఆర్డీఓ పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి అవసరమైన వివరాలతో కూడిన ఫారాలను స్వీకరిస్తున్న విధానాన్ని కూడా పరిశీలించి, వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ప్రక్రియలో భాగస్వామ్యమయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా, స్వీకరించిన ఫారాల్లోని వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను సక్రమంగా చేపట్టాలని సూచించారు. ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో మేడిపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రాకేష్,హరీష్,రమేష్,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఛాతీలోకి విస్తరించిన భారీ థైరాయిడ్ కణితి తొలగింపు



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): సూడాన్‌కు చెందిన 37 ఏళ్ల మహిళకు కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ వైద్యులు క్లిష్టమైన థైరాయిడ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ గుప్తా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15x10 సెం.మీ. పరిమాణంలో పెరిగిన థైరాయిడ్ ఛాతీలోని మీడియాస్టినమ్ వరకు విస్తరించడంతో పాటు, ఏడేళ్ల క్రితం అదే ప్రాంతంలో శస్త్రచికిత్స జరగడం సవాలుగా మారిందన్నారు. కన్సల్టెంట్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రాహుల్ రెడ్డి లేవాక నేతృత్వంలో డాక్టర్ అజయ్ చాణక్య, డాక్టర్ రాము దాములూరిల బృందం జనరల్ అనస్థీషియాలో టోటల్ థైరాయిడెక్టమీ నిర్వహించిందని తెలిపారు. ఛాతీలోకి విస్తరించిన భాగాన్ని వీడియో అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ సర్జరీ(వీఏటీఎస్) విధానంలో తొలగించారు. రోగి కోలుకోవడంతో డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు

# బాల్యం నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి**
**ట్రిపుల్ఐటీలో జిల్లా విద్యార్థులు అధిక సీట్లు సాధించేలా**
**ప్రత్యేక శ్రద్ధలు.... .జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా(విజన్ ఆంధ్ర బ్యూరో)బాల్యం నుంచే విద్యార్థులు మంచి అలవాట్లు, క్రమశిక్షణ, సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, నైతిక విలువలు, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల "ఆరోగ్య జాతర', మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ పోషణ్ మాసం కార్యక్రమాలను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా పోషణ్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ ఫుడ్ స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. పౌష్టికాహారం, సమతుల ఆహారం ప్రాధాన్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం పీఎం శ్రీ పాఠశాలలోని సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటో దిగారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని ప్రారంభించి, విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఆరోగ్య పాఠశాల, ఆరోగ్య జాతర కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూ మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని హితవు పలికారు. గంజాయి సాగు, విక్రయం లేదా వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా విద్యార్థులు బాసర ట్రిపుల్ఐటీలో అధిక సంఖ్యలో సీట్లు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. కంప్యూటర్ విద్య, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పోషణ్ మాసం సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్యాబోధనతో పాటు గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల పోస్టులను త్వరలోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, పరిశుభ్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రదర్శించిన నాటికలు, పాటలు, ఉపన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోషణ్ మాసం ద్వారా లబ్ధి పొందిన మహిళలు తమ అనుభవాలను, అభిప్రాయాలను వేదికపై పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, తహసీల్దార్ రాజమోహన్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాజన్న, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ సాయికిరణ్, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్లు, సీడీపీవోలు సురేఖ, సౌందర్య, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ సర్కిల్ లో గణపతి మండపాలను సందర్శించిన తోటకూర వజ్రేష్ యాదవ్

**ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద పంపిణీ**



బోడుప్పల్,సెప్టెంబర్19(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు చెంగిచెర్ల పాత గ్రామం, ఎన్ఐఎన్ కాలనీ, భీమ్‌రెడ్డినగర్ రోడ్ నంబర్ 4లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సందర్శించారు.చెంగిచెర్ల పాత గ్రామంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు కొత్త సుశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంతో పాటు ఎన్ఐఎన్ కాలనీలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండప నిర్వాహకులను అభినందించారు.కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, చెంగిచెర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్‌గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి,చీరాల నర్సింహ్మా,భూక్య సుమన్ నాయక్,మాజీ కోఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న గౌడ్,మాజీ ప్రదాన కార్యదర్శి విశ్వం గుప్తా,కుర్రి శివశంకర్,మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి ఉప్పుగళ్ళ ప్రశాంత్, రాపోలు ఉపేందర్,ఆసర్ల బీరప్ప,సింగిరెడ్డి రాజురెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మెరిడియన్ స్కూల్లో చదివి మెడికల్ సీట్ సాధించిన అఖిలకు

## అభయం ఇచ్చి.. అండగా నిలిచినా హరీష




సిద్దిపేట జిల్లా (ప్రతినిధి విజన్ )ఆంధ్ర సెప్టెంబర్ – కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన అఖిలకు రూ.70వేల ఆర్థిక సహాయంకాలేజీ ఖర్చులు, ఇతర అవసరాల కోసం ఐదేళ్లపాటు ఇదే విధంగా అందిస్తానని హామీ– నాలుగేళ్ల క్రితం తండ్రి చనిపోవడంతో హరీష్ రావును ఆశ్రయించిన అఖిల. 9వ తరగతి నుండి ఇంటర్ పూర్తయ్యే దాకా మెరీడియన్ విద్యాసంస్థల్లో చదివించిన మాజీమంత మంత్రి– ఇటీవల డాక్టర్ చదువు కోసం నీట్ పరీక్ష రాసిన అఖిల. –తన ఇంటికి ఆత్మీయంగా ఆహ్వానించడమేగాక అన్నం పెట్టి ఆత్మీయ భరోసా అందించిన మాజీ మంత్రి.ఎంబీబీఎస్ సీటు ఎక్కడ వచ్చినా తానే ఫీజు కట్టి చదివిస్తానని మనోధైర్యం కల్పించిన హరీష్ రావు గారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నిరుపేద బిడ్డకు ఆర్థికంగా ఆపన్న హస్తం అందించిన హరీష్ రావు..పేద విద్యార్థుల వైద్య విద్యకు అండగ నిలుస్తున్న హరీష్ రావు.పేద విద్యార్థినికి పెద్దదిక్కుగా నిలిచి మరోసారి మానవత్వం చాటుకున్న సిద్దిపేట ఎమ్మెల్యేఆపద ఉందంటే క్షణం ఆలస్యం చేయకుండా ఆపన్న హస్తం అందించేవాళ్ళు అరుదుగా ఉంటారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నిలబెట్టుకునే వాళ్లు కూడా నేటి సమాజంలో అరుదుగానే కనిపిస్తారు. ఈ రెండు లక్షణాలను పుణికి పుచ్చుకొని ప్రజాసేవే పరమావధిగా నిలుస్తున్న నాయకుడు మన హరీష్ రావు గారు. చేతికి ఎముక లేదన్నట్లుగా ఆయన సహాయం ఉంటుంది. ఆర్థికంగా , వైద్య పరంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా, ఆలోచనపరంగా, విద్యాపరంగా, అభివృద్ధి పరంగా, సంక్షేమంగా ఇలా ఎన్ని విధాలుగా చెప్పినా హరీష్ రావు సేవాగుణం అనంతమైనది. – తన ఇంటి తలుపు తట్టి తిరిగి వచ్చే వాళ్లలో సంతోషం , సంతృప్తి కనిపిస్తాయి. ఇలా వేలాది మందికి అనేక విధాలుగా పరిశ్రమ గారి ద్వారా సహాయం అందింది. – తాజాగా కొండంత కష్టంలో ఉన్న అఖిల అనే నిరుపేద విద్యార్థినికి అండగా నిలబడ్డారు హరీష్ రావు గారు. నాలుగేళ్ల క్రితం తండ్రిని కోల్పోయి చదువుకునే ఆర్థిక స్తోమత లేక అఖిల తన బంధువులతో కలిసి హరీష్ రావు గారిని ఆశ్రయించింది. ఆయన స్వయంగా సిద్దిపేటలోని మెరీడియన్ విద్యా సంస్థల నిర్వాహకులతో మాట్లాడి అఖిలకు 9 , 10 తరగతిలతో పాటు ఇంటర్ చదువు చెప్పించారు. డాక్టర్ చదవాలని తన కోరికను మరింత ప్రోత్సహించి నీట్ పరీక్ష రాయమని సూచించారు. ఎంబీబీఎస్ సీటు ఎక్కడ వచ్చినా ఆ ఖర్చులు తానే అందిస్తానని అఖిలకు మాటిచ్చారు. – తన ఇంటికి పిలిచి అఖిలతోపాటు ఆమె తల్లికి భోజనం పెట్టి మనోధైర్యంగా ఉండాలని ఎంబిబిఎస్ కాలేజీ సీటు గురించి టెన్షన్ పడవద్దని తాను చూసుకుంటానని కొండంత భరోసా కల్పించారు. – అఖిల కల నెరవేరింది కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. శనివారం రోజున ఉదయం అఖిల స్వయంగా వచ్చి హరీష్ రావు గారిని కలిసి విషయం చెప్పడంతో ఆయన చాలా సంతోషించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఖర్చులకు సరిపడా ట్యూషన్ ఫీజు, కాలేజ్ ఫీజు 70వేలు ఆర్థిక సాయం అందించారు. – ఎంబిబిఎస్ తో పాటు, పీజీ వైద్య విద్య పూర్తయ్యేదాకా తానే చూసుకుంటానని మళ్లీ మాట ఇచ్చారు. హరీష్ అన్న కు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాం.– లిఇంటికి పెద్దన్న ల అండగా ఉన్నాడు..లి– భర్త ను కోల్పోయిన భార్య.. తండ్రిని కోల్పోయిన బిడ్డలు ఎంత చదివిన ఆర్థిక స్తోమత అడ్డు వస్తుంది అనే ఆందోళన లో ఉన్న వీరికి ఇంటికి పెద్ద కొడుకు గా.. బిడ్డలకు పెద్దన్న ల హరీష్ రావు అండగ ఉన్నాడని.. మాకు ఇల్లు లేదు అంటే డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇచ్చాడని, చదువు లకు ఇబ్బంది అవుతుంది అంటే పిల్లలు చదవు కు తానే అండగా ఉన్నాడని.. రెండవ బిడ్డ అఖిల మెడిసన్ విద్యకు ఆర్థిక చేయూత ఇచ్చి అండగ నిలిచాడని హరీష్ రావు గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని.. హరీష్ రావు గారికి తల్లి రేణుక, బిడ్డ అఖిల కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు..

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని శ్రమిస్తే విజయం తథ్యం: కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో)నిశ్చిత లక్ష్యంతో శ్రమిస్తే విజయం సాధించడం తథమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం స్థానిక బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో 200 మంది అభ్యర్థులకు ఏర్పాటు చేసిన ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల కోచింగ్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి వెలిగించి, సరస్వతి చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన కానిస్టేబుల్ లను కలెక్టర్ సన్మానించి అభినందించారు. వారు ఈ సందర్భంగా వారి కొంచింగ్ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం 20 నుంచి 25 రోజుల్లోనే అధికారుల బృందం సమన్వయంతో మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ శిక్షణ కోసం మొత్తం 465 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రతిభ ఆధారంగా 200 మందిని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు మనసులోని భయాన్ని పూర్తిగా విడనాడి, లక్ష్య సాధనపైనే పూర్తిగా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అర్హత, ప్రతిభ ఉన్నందుకే ఈ శిక్షణకు ఎంపికయ్యారని, స్టడీ సర్కిల్లో అవసరమైన డిజిటల్ బోర్డులు, నాణ్యమైన స్టడీ మెటీరియల్, అవసరమైన ఫర్నిచర్ వంటి అన్ని వసతులను ప్రభుత్వం సమకూరుస్తోందని తెలిపారు. రెండు నెలల పాటు (60 రోజులు) సాగే తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ నోట్స్ తయారు చేసుకోవాలని, సందేహాలు వస్తే సంకోచించకుండా ఫ్యాకల్టీని అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రోజూవారీ, వారంతపు, గ్రాండ్ టెస్టులను క్రమం తప్పకుండా రాస్తూ, మార్కులు తక్కువ వచ్చిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. తాను సైతం గతంలో ఐఐటీ కాన్పూర్‌లో చదువుకునే రోజుల్లో సీనియర్ అధికారుల మార్గదర్శనం తీసుకున్నట్లు కలెక్టర్ గుర్తుచేశారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు రేపు యూనిఫామ్ ధరించి విజేతలుగా నిలిచి, భావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత కుమారి, ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు రమేష్, ప్రవీణ్ కుమార్, ఫ్యాకల్టీ రమణ, మోటివేటర్ సల్ల విజయ బాబు, స్టడీ సర్కిల్ సిబ్బంది, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 19: ( విజన్ ఆంధ్ర)వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా తార నగర్ లోని బతుకమ్మ కుంట వినాయక మండపంలో ప్రత్యేక పూజలు జరిపిన చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ ఈశ్వర్ రెడ్డి , శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



# కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన భద్రతా ఏర్పాట్ల పరిశీలన


**-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా**
**పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి**
**- కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్.**



నారాయణపేట, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, విగ్రహాల నిర్వాహకులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ అధికారులను ఆదేశించారు. కొండారెడ్డిపల్లి చెరువులో ప్రస్తుతం నీటిమట్టం తక్కువగా ఉన్నందున నిమజ్జనం సమయంలో భక్తులు ప్రమాదవశాత్తు చెరువులోకి వెళ్లకుండా చెరువు అంచు వరకు అవసరమైన బారికేడింగ్, రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు ,పుట్టీలు, ఇతర రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. చెరువులోకి ఎవరూ వెళ్లకుండా పోలీసు సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో కూడా నిమజ్జనం జరిగే అవకాశం ఉన్నందున చెరువు పరిసరాల్లో తగినంత విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలు, భక్తుల రద్దీతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తుగా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను క్రమబద్ధీకరించి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర సేవల వాహనాలు సులభంగా చేరుకునేలా మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొండారెడ్డిపల్లి చెరువులో నీటిమట్టం తక్కువగా ఉన్నందున 15 అడుగులకు పైగా ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయకుండా కృష్ణా నది లేదా అధికారులు గుర్తించిన ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. అలాంటి విగ్రహాలను తరలించే సమయంలో నిర్వాహకులకు ఇబ్బందులు కలగకుండా రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్య, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పనిచేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను కలెక్టర్, ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌కే పురం ఫ్లైఓవర్ పనులకు వేగం పెంచాలి

**పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలి**
**మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి**



మేడ్చల్ జిల్లా, సెప్టెంబరు 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఆర్‌కే పురం ఫ్లైఓవర్ ఆర్ఓబీ,ఆర్‌యూబీ ప్రాజెక్టు పనుల పురోగతిపై మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి ఐఏఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను వేగంగా పరిష్కరించి పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలో ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులు, పెండింగ్ అంశాలు, ప్రభావిత ఆస్తుల యజమానులకు సంబంధించిన ప్రక్రియలను అధికారులు కమిషనర్‌కు వివరించారు. ప్రభావిత ఆస్తుల యజమానులతో టీడీఆర్ దరఖాస్తులు, సమ్మతి తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. కమిషనర్ మాట్లాడుతూ ఆస్తుల యజమానులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. టౌన్ ప్లానింగ్,ఇంజినీరింగ్,లీగల్ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభావిత ఆస్తుల యజమానులతో అవసరమైన చర్చలు నిర్వహించి, సమ్మతి, టీడీఆర్ దరఖాస్తులకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనల మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను అంశాల వారీగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆర్‌కే పురం ఫ్లైఓవర్ ఆర్ఓబీ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రాకపోకలు మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. రహదారి భద్రత, పట్టణ రవాణా వ్యవస్థ మెరుగుదలకు దోహదపడే ఈ ప్రాజెక్టు పనుల్లో గణనీయమైన పురోగతి సాధించేలా నిరంతరం సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్‌రావు, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, లీగల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

**రైతులకు చివరి ఆయకట్టు వరకు నీళ్లను అందించే విధంగా కృషి చేస్తాం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి**



గద్వాల సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులు నీటిని సరైన క్రమంలో వాడుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులతో సమాన్వయం చేసుకోని వర్షాబావ స్థితిని, ఎల్నినో ప్రభావాన్నీ రైతులకు వివరించి సాగునీటి వినియోగం గురించి తెలిపాలని కోరారు. వర్షాలు లేకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయి. రైతులు రోజు రోడ్లు ఎక్కడంతో పరిస్థితి ఇబ్బంది కరంగా మారింది కాబట్టి రిజర్వాయర్ లో ఉన్న నీళ్లను రైతులకు ఉపయోగ పడే విదంగా సాగునీటిని విడుదలకు ప్రయత్నించడం జరుగుతుందని తెలిపారు. రిజర్వాయర్లో నిలువ ఉన్న నీటిని వార పద్ధతుల ద్వారా రైతులకు అందించే విధంగా సీఎం దృష్టికి, నీటిపారుదల శాఖమంత్రి దృష్టికి వెంటనే తీసుకువెళ్లి రైతులకు నవంబర్ వరకు వార పద్ధతి ద్వారా నీళ్లను అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నీరు ఎక్కువ వృధా కాకుండా సరిపడా నీటిని వార పద్ధతి ద్వారా విడుదల చేయాలని సూచించారు. అధికారులు రైతులతో సమన్వయంగా చేస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు , మాజీ సర్పంచులు రఘు వర్ధన్ రెడ్డి, ఆశోక్ రెడ్డి, నాయకులు కురుమన్న, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో విషాదం: క్రాకర్స్ షాపులో అగ్నిప్రమాదం, ఒకరి మృతి

చిలకలూరిపేట మండలంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. బొప్పిడి ఆంజనేయ స్వామి గుడిని ఆనుకుని ఉన్న 'కె.ఎస్.ఎస్ క్రాకర్' (ఖూా అతీజీఇ-నవతీబ) దుకాణంలో ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో మంటల్లో చిక్కుకుని ఇద్దరు వ్యక్తులు చిక్కుకొనగా, ఒక వ్యక్తి ప్రభుత్వాసుపత్రులకు తరలించగా ఒక గంటలో దుర్మరణం చెందారు. ఇంతటి భయానక వాతావరణం నెలకొని ప్రాణనష్టం జరిగినప్పటికీ, సంబంధిత అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేయకుండా కేవలం ప్రేక్షకపాత్ర వహిస్తూ వేడుక చూస్తుండటం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ సీజన్ను కాసుల వర్షంగా మార్చుకునే క్రమంలో వ్యాపారులు కనీస భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేశారు.

# అత్యల్పంగా కృష్ణా నీటిని వాడింది కాంగ్రెస్ ప్రభుత్వమే

- పాలమూరు రైతులను దారుణంగా మోసం చేసిన సీఎం రేవంత్
- ఏపీకి 100 టీఎంసీలు తరలించి.. జూరాల ఆయకట్టుకు అన్యాయం
- ఎల్‌నినో పేరుతో డ్రామాలు.. విద్యుత్ కోతలతో కర్షకుల అరిగోస
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) పాలమూరు బిడ్డగా చెప్పుకొనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే అత్యల్పంగా కృష్ణా నది నీటిని వాడుకుని, ఈ ప్రాంత రైతులను దారుణంగా మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం కొల్లాపూర్ లో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అంత్యక్రియలకు హాజరైన కేటీఆర్, తిరుగు ప్రయాణంలో పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ కరెంట్ కష్టాలపై సబ్‌స్టేషన్ వద్ద రైతులతో, సిబ్బందితో మాట్లాడి సరఫరా వేళలపై వివరాలు ఆరా తీశారు. అనంతరం పెబ్బేరులోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సుభాస్ చౌరస్తా వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఆ తర్వాత వనపర్తి మార్గంలో ఉన్న పీజేపీ లెఫ్ట్ కెనాల్‌ను పరిశీలించి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కరుణశ్రీ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**ఏపీకి నీళ్లిచ్చి.. స్థానిక రైతులను ఎండబెట్టారు**

తన రాజకీయ గురువు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి కోరిక మేరకే శ్రీశైలం నుంచి 100 టీఎంసీల నీటిని ఏపీకి ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. జూరాలలో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ చివరి దశలో కేవలం 18 టీఎంసీలు మాత్రమే ఇచ్చి పాలమూరు రైతులను తీవ్రంగా దగా చేశారన్నారు. "తొక్కుకుంటూ వచ్చా" అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాలమూరు రైతులను పండబెట్టారని ఎద్దేవా చేశారు. జూరాల, ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో సమృద్ధిగా నీళ్లున్నా.. 'ఎల్‌నినో' నెపంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తోందని మండిపడ్డారు. చివరికి సీఎం సొంత ఊరైన కొండారెడ్డిపల్లెలో కూడా రైతులు విద్యుత్ లేక రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ముందుచూపు లేని కాంగ్రెస్ పాలనబీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో కృష్ణా నీటిలో 30 శాతం వరకు వాడుకున్నామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం వల్ల నేడు జూరాల, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు ఎండిపోయే దుస్థితికి వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుంటే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు ముందుచూపే లేదన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం లేక్ష కోట్లతో ఆలమట్టి ఆనకట్ట ఎత్తును 5 మీటర్లు పెంచేందుకు సిద్ధమవుతుంటే, ఇక్కడి ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. కృష్ణా జలాల్లో పాలమూరుకు రావాల్సిన న్యాయమైన వాటా దక్కేవరకూ బీఆర్ఎస్ ఊరుకోదని, కేసీఆర్ అండతో చివరి బొట్టు వరకూ పోరాడతామని స్పష్టం చేశారు.

**పాలమూరు-రంగారెడ్డికి కేసీఆరే శ్రీకారం**

ఉమ్మడి పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను పరుగులు పెట్టించి, చెరువులను నింపి, చెక్ డ్యామ్‌ల ద్వారా జలకళ తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి శాశ్వత ప్రయోజనం చేకూర్చే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పూర్తి చేసి, నార్లాపూర్ వద్ద పంప్‌ను కూడా ప్రారంభించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు పలువురు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాప్రా ప్రెస్ క్లబ్‌లో కోలాహలంగా గణనాథుని నిమజ్జనం..!

**భక్తిశ్రద్ధలతో ఐదు రోజుల పూజలు.. వేలం పాటలో లడ్డూకు రూ.12,811..!**



కాప్రా/ సెప్టెంబర్ 18( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : కాప్రా ప్రెస్ క్లబ్‌లో ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న ఐదు అడుగుల మట్టి గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐదవ రోజు సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు, ఉద్వాసన పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం గణనాథుని ఊరేగింపుగా కాప్రా చెరువు వద్దకు తరలించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాట భక్తులను ఆకట్టుకుంది. స్వామివారి లడ్డూను క్లబ్ ఉపాధ్యక్షులు గోవిందుకుంట్ల ఆంజనేయులు రూ.12,811లకు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారి కండువా, పంచెను క్లబ్ సభ్యులు గంగి కృష్ణ రూ.916లకు, మూడు పూల దండలను క్లబ్ సలహాదారు బెలిదే అశోక్ రూ.316లకు వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం గణనాథునికి ఉద్వాసన పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ప్రతిష్ఠించి ఊరేగింపుగా కాప్రా చెరువు వద్దకు తీసుకెళ్లారు. మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ సాగిన ఊరేగింపు కోలాహలంగా కొనసాగింది. భక్తులు గణనాథుని నామస్మరణ చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగి నిమజ్జన కార్యక్రమంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్ర మోహన్, సలహాదారులు బెలిదె అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శనిగరం అశోక్, పటేల్ నరసింహ, మాజీ కోశాధికారి యాట రాజు, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, ఉపాధ్యక్షులు యావాపురం రవి, గోవిందుకుంట్ల ఆంజనేయులు, దొమ్మాటి కిరణ్ కుమార్, కోశాధికారి రామచంద్ర మూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు వెంకట్, ఓ. నరసింహ, కార్యవర్గ సభ్యులు తొడుపునూరు బాలకృష్ణ, నరేష్ నాయి, పలుగుల పవన్, బసంత్ రెడ్డి, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## లివంపుగూడ డివిజన్ లో పలు అభివృద్ధి పనుల

**- వర్క్ ఆర్డర్ కాపీలు అందజేసిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి..!**



కాప్రా/సెప్టెంబర్ 19( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : వంపుగూడ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి తో కలసి శనివారం నాడు డివిజన్ లో పర్యటించి, నూతన వంపుగూడ డివిజన్ అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ–వంపుగూడ డివిజన్లోని చలసాని హిల్స్ కాలనీలోలి లిత్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు కొరకు పదిన్నర లక్షలు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ(యు. గి. డి.) కోసం సుమారు 26 లక్షల వర్క్ ఆర్డర్ కాపీలను కాలనీ వాసులకు పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజాపాలన ఉప్పల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతున్నదన్నారు. త్వరలోనే వంపుగూడ డివిజన్ లో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు చేపడతామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పడమటిమల్లారెడ్డి మాట్లాడుతూ –ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తొడ్పాటుతో ఉమ్మడి కాప్రా డివిజన్ మెరుపు వేగంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కాప్రా వంపుగూడ డివిజన్ల అభివృద్ధికి మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, పడమటి మల్లా రెడ్డి లి ప్రతిపాదించిన పనులకు సమృద్ధిగా నిధులు మంజూరు చేయిస్తూ, అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. వంపుగూడ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి, మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, పడమటి మల్లా రెడ్డి కి డివిజన్ ప్రజల తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు స్వర్ణరాజ్,పాజ్జురి పావని మణిపాల్ రెడ్డి, సింగిరెడ్డి ధనుపాల్ రెడ్డి, వంపుగూడ డివిజన్ అధ్యక్షులు టిల్లుయాదవ్ , కాప్రా, కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, చలసానివెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య భక్తి దైవం..! సర్వం లంబోదరమయం..!



భక్తి పూర్వకంగా... మహా అన్నదానం మల్లాపూర్ మహా .విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో నర్సింహా నగర్, మల్లా పూర్ కాలనీవాసులందరూ బాగుండాలని ఎర్రం నాగరాణి అన్నారు. శుక్రవారం రాత్రి మల్లా పూర్ డివిజన్ నర్సింహా నగర్ కాలనీ సొసైటి మంజుల రెసిడెన్సీ ఫేస్ –1వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్దలతో భక్తి పాటలతో అలరించారు. నాగరాణి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ గణనాధుని ప్రార్థించినట్లు ఆమె వెల్లడించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అదే కాలనీకి చెందిన ప్రజా గాయకుడు భక్తి పాటలతో అలరింప చేశారు పాటలతో భగవంతుని వేడుకున్నారు. ఏకదంతా మేలు మయ్య చవితి భక్తి మీద కొలచెదము మహా గణపయ్య అంటూ పాటలతో ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు , అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్**



మల్కాజిగిరి, సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర): ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటు కోల్పోయిన వారికి హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. శనివారం ఆయన మల్కాజిగిరి మండల పరిధిలోని హియరింగ్ సెంటర్ లను తనిఖీ చేశారు. ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులు, జారీ చేసిన నోటీసులు, వాటిపై చేపడుతున్న విచారణ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నోటీసులకు సంబంధించిన విచారణను క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఓటర్ల వివరాలను నిర్ధారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులకు తావులేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లూరు గుడిని అభివృద్ధి చేయనున్న ప్రభుత్వం

**- మంత్రి సీతక్క.**



ములుగు సెప్టెంబర్ , విజన్ ఆంధ్ర ప్రతినిధి : మంగపేట మండలం మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి గుడిని పెద్దగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపై మంత్రి సీతక్క హైదరాబాద్ లో అధికారులతో మీటింగ్ పెట్టారు. మీటింగ్ లో ఏం నిర్ణయించారనగా ..... భక్తులకు ఉండటానికి రూములు, పెళ్లిళ్లు చేసుకోవడానికి మండపం, భోజనం కోసం అన్నదాన సత్రం కట్టాలని పాత గుడికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, గుడి పవిత్రత పోకుండా కొత్త పనులు చేస్తారు. త్వరలోనే మంత్రి సీతక్క రాష్ట్రంలో మల్లూరు గుడికి వెళ్లి అన్నీ స్వయంగా చూసి ఫైనల్ ప్లాన్ చేస్తారని తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం

- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి
- నల్లచెరువు, శోభాయాత్ర మార్గాలను పరిశీలించిన ఎస్పీ
- డీజేలు, బాణాసంచా కాల్చడంపై కఠిన నిషేధం
- సీసీ కెమెరాల నిఘాలో భారీ పోలీసు బందోబస్తు



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 19 (విజన్ ఆంధ్ర) : వినాయక నిమజ్జన శోభాయాత్రలను భక్తిప్రపత్తులతో, పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణంలోని నల్లచెరువు వద్ద నిమజ్జన ప్రదేశాన్ని, శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలను డిఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం తదితర పోలీసు అధికారులతో కలిసి శనివారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలీసు పికెట్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు, బారికేడింగ్, విద్యుత్ దీపాలు, క్రేన్లు, తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా గజఈతగాళ్లను అందుబాటులో ఉంచామని, శోభాయాత్ర జరిగే అన్ని మార్గాలనూ సీసీ కెమెరాల నిఘాలో ఉంచుతున్నామని తెలిపారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు త్వరితగతిన పూజలు ముగించి, వెలుతురు ఉండగానే విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని సూచించారు. శోభాయాత్రలో డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడంపై పూర్తిగా నిషేధం విధించినట్లు స్పష్టం చేశారు. వాహనాల్లో వచ్చే మహిళలు, చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని, కాళ్లు, చేతులు కిందకు వేలాడేసి ప్రయాణించవద్దని హెచ్చరించారు. క్రేన్ల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు యువత, నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, మత సామరస్యంతో ఈ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధ రత్నం, పట్టణ ఎస్సై హరిప్రసాద్, రూరల్ ఎస్సై హృషికేష్, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- చొక్కాల రాము ముదిరాజ్..!**





కాప్రా/సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : ముదిరాజ్‌లను బిసి – డి నుంచి బీసీఏ లోకి మార్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జిల్లాలో తలపెట్టిన ముదిరాజ్ ల బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్ కోరారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ముదిరాజ్‌లను బిసిడి నుంచి బి సి ఎ కి మారుస్తామని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తరతరాలుగా 60–70 సంవత్సరాలుగా తమ పోరాటం కొనసాగుతోందని, ముదిరాజ్‌లు బుట్టలు అల్లుతూ, సీతాఫలాలు అమ్ముకుంటూ, చేపలు పడుతూ, చెట్లు ఎక్కుతూనే జీవనం సాగిస్తున్నారని, పేరుకే బిసిడి లో ఉన్నా ఏ ప్రభుత్వం నుంచి సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి తమను గుర్తించి బిసి డి నుంచి బి సి ఎ కి మార్చడం జరిగిందని, అయితే కొంతమంది అడ్డుకోవడం వల్ల అది ఆగిపోయిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను బీసీ– డి, నుంచి బీసీ–ఏ,లోకి మార్చాలని లేనిపక్షంలో మిలియన్ మార్చ్ చేపడతామని హెచ్చరించారు.

## యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ..!

**- టీజీఐఐసీ కాలనీలో భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు..!**



కాప్రా /సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : ఏ.ఎస్. రావునగర్ డివిజన్ పరిధిలోని టీజీఐఐసీ కాలనీలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి శనివారం నాడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుని సన్నిధిలో వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకునేందుకు వచ్చిన వేలాది మంది భక్తులకు యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త నాగ ఫణీంద్ర, యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు భక్తుల కోసం అన్నప్రసాద వితరణ వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొంటున్న భక్తులు, స్థానికులు, నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువసేన యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానికులు, మహిళలు, యువత, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ నిర్వహణ కమిటీ ఎన్నికలకు నోటీసు విడుదల

ములుగు, సెప్టెంబర్ 19, విజన్ ఆంధ్ర ప్రతినిధి : భారత రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలు అక్టోబర్ 4న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి డా. ఎ. ధర్మ నాయక్ తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్:

– సెప్టెంబర్ 24: ఉదయం 10 నుండి మ. 1 గం. వరకు నామినేషన్ల స్వీకరణ

– సెప్టెంబర్ 25 నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు జాబితా ప్రకటన

– సెప్టెంబర్ 26: ఉదయం 10 నుండి మ. 1 గం. వరకు ఉపసంహరణ, తుది జాబితా, గుర్తుల కేటాయింపు

– అక్టోబర్ 4: ఉదయం 8 నుండి మ. 3 గం. వరకు పోలింగ్, సాయంత్రం 4 గం. నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాలు, పదాధికారుల ఎన్నిక జరుపబడును.

నామినేషన్ ఫీజు రూ. 10,000 (నాన్–రిఫండబుల్) గా నిర్ణయించారు. ఫారాలను సెప్టెంబర్ 24న సంక్షేమ భవనం, గది నం. 03 లో పొందవచ్చు. వివరాలకు 7032153610 ను సంప్రదించాలి.ఓటర్లు ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

## ములుగులో పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్న దానం కార్యక్రమం.



ములుగు, సెప్టెంబర్ 19, విజన్ ఆంధ్ర ప్రతినిది: ములుగు జిల్లా కేంద్రంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం అన్న దాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రావణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించారు. పురగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు అక్కల రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దిడ్డి రాజ్ కుమార్, ములుగు మండల అధ్యక్షులు చీదర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మొదటిసారి వినాయక విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ములుగు జిల్లాలో పెరిక కులస్తులంతా ఐక్యంగా ఏర్పాటు చేసుకున్న ఈ వినాయక మండపం ఈ సంవత్సరం మొట్టమొదటిసారి అని, వినాయక నవరాత్రులలో భాగంగా 6వ రోజును పురస్కరించుకుని ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు, కుల బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం పెరిక కుల పెద్దలు మాట్లాడుతూ.... విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా భోగభాగ్యాలతో, సిరి సంపదలతో, ఎలాంటి ఆపదలు లేకుండా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కుల ఐక్యత కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెరిక సంఘ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి విధానంలో మార్పు




ములుగు, సెప్టెంబర్ 19: జిల్లాలో ప్రజావాణి దరఖాస్తుల విధానంలో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు నేరుగా జిల్లా కలెక్టరేట్ కు రావడం వల్ల సమయం, ఖర్చు వృథా అవుతోందని, పరిష్కారంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఇకపై సమస్యలను మొదట మండల స్థాయిలోని తహసీల్దార్/ఖీూఖూ కార్యాలయంలో, పరిష్కారం కాకపోతే రసీదుతో =ఖూ కార్యాలయంలో, అక్కడ కూడా పరిష్కారం కాని దీర్ఘకాలిక సమస్యలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజావాణిలో స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

## నిమజ్జనం రోజు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలి: ఎస్ఐ కురుమూర్తి

**- అష్ట బుషి మహా మట్టి గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ**



కల్వకుర్తి, సెప్టెంబర్ 19: కల్వకుర్తి పట్టణంలో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసిన అష్ట బుషి మహా మట్టి గణపతిని కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ – పట్టణంలో గణేష్ నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని, డీజేల విషయంలో, ఊరేగింపు విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరిగేలా పోలీసు శాఖ తరపున పూర్తి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి గణపతిని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే పూజించాలని కోరారు. అష్ట బుషుల రూపాలతో ఏర్పాటు చేసిన ఈ మహా గణపతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోందని అన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్ఐ కురుమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆనంద్ గౌడ్, శివ, సాయి, హరీష్, రాజు, వరుణ్, శశి, కిట్టు,భక్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్తున్న బస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**- ప్రయాణికుల భద్రతపై అధికారులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**





నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : నాగర్‌కర్నూల్ పట్టణంలోని బస్సు డిపో సమీపంలో శనివారం తాండూర్ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో అటుగా వెళ్తున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఘటనను గమనించి వెంటనే అక్కడికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రయాణికులకు ఏమైనా ప్రమాదం సంభవించిందా, ఎవరికైనా గాయాలయ్యాయా అనే వివరాలను అక్కడున్న అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించి తీసుకున్న చర్యలను కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్సు, టిప్పర్ డ్రైవర్లకు స్వల్ప గాయాలైనట్లు ట్రాఫిక్ ఎస్ఐ, సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. గాయపడిన వారికి అవసరమైన వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదం కారణంగా రహదారిపై ఏర్పడిన పరిస్థితులను కలెక్టర్ పరిశీలించి, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై వివరాలను తెలుసుకున్నారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కొమురవెల్లి మండల కమిటీ ఏర్పాటు


**- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య**



కొమురవెల్లి , 19 సెప్టెంబర్(విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లాలో నిర్వహించబోయే 4వ మహాసభ కోసం కొమురవెల్లి మండల కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక, ఉప అధ్యక్షుడు సాంబరాజు కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి, యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, జిల్లా నాయకులు దీటీ రాజు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య తెలిపారు.. మండల అధ్యక్షుడు పొట్లచెరువు యాదయ్య, గౌరవ అధ్యక్షుడు పొట్లచెరువు శివయ్య, యూత్ అధ్యక్షుడు పి.బాబు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా పొట్లచెరువు రమేష్, మండల ప్రధాన కార్యదర్శిగా బి. పరశు రాములు, కోశాధికారి వైనాల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సంపత్ నియమించడం జరిగిందని తెలిపారు. గోపి రజక మాట్లాడుతూ జరగబోయే నాలుగవ మహాసభను విజయవంతం చేయాలనీ మన అందరి ఐక్యతతో ముందుకు సాగాలనీ, ఎస్సీ రిజర్వేషన్ లో ఎందుకు కేటాయించట్లేదు... ప్రభుత్వ హాస్పిటల్ 102 జీవో ప్రకారమే ప్రతి జిల్లా లో కొనసాగించాలి... 40వేల సభ్యులుగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కొనసాగుతుంది. అని తెలియపరిచారు.

# అక్రమ అంతస్తులపై టౌన్‌ప్లానింగ్ కొరడా!

**- ఎస్+2 అనుమతితో ఎస్+4 నిర్మాణం.. అదనపు అంతస్తుల కూల్చివేత**
**- బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలో అధికారుల చర్యలు**
**- అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**





కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): అనుమతులు ఒకలా తీసుకుని.. నిర్మాణాలు మరోలా చేపడుతున్న వారిపై దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలకు దిగారు. భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించినట్లు గుర్తించి కూల్చివేత చేపట్టారు. దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలో ప్లాట్ నంబర్ 88/భాగం, సర్వే నంబర్ 134/భాగంలో భవన నిర్మాణానికి ఎస్+2 అనుమతి పొందినట్లు అధికారులు తెలిపారు. అయితే అనుమతులకు విరుద్ధంగా ఎస్+4 వరకు నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. దీంతో అనధికారికంగా నిర్మించిన అదనపు అంతస్తులను టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు.

*అనుమతుల మేరకే నిర్మించాలి*

ఈ సందర్భంగా దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ అనుమతులు పొందిన మేరకే నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మించడం, నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

*అక్రమ నిర్మాణాలపై నిఘా*

దుండిగల్ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా లేదా మంజూరైన అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై ప్రత్యేకంగా నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. నిర్మాణ దశలోనే ఉల్లంఘనలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

*కూల్చివేత చర్యలు కొనసాగుతాయి*

అక్రమ, అనధికార నిర్మాణాలను గుర్తించి అవసరమైన చోట కూల్చివేత చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు. భవన యజమానులు, నిర్మాణదారులు నిబంధనలను పాటించాలని సూచించారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి (టీపీఎస్) సాయి తేజతో పాటు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోండు గూడలో ఎస్పీ అఖిల్ మహాజన్ జనదర్బార్..!

**- పోలీసులు-మీకోసం తో గూడలో ఎస్పీ సందడి..!**
**- గంజాయిపై సమరభేరి.. గోండు గూడలో యువతకు ఎస్పీ పిలుపు..!**
**- వైద్యం.. విద్య.. క్రీడలు.. గోండు గూడకు పోలీసుల కానుకలు..!**
**- ఫ్లోరైడ్ బాధిత గూడకు ఆర్వో వాటర్ ప్లాంట్ హామీ..!**
**- 200 మంది గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు..**
**- ఎస్పీ భరోసాతో గిరిజన గూడలో ఆనందోత్సాహాలు.!**





ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర) : ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, గ్రామాల్లో పోలీసు-ప్రజల సత్సంబంధాలను బలోపేతం చేయడం, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా శనివారం నార్నూర్ మండలం గుండాల గోండు గూడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన "పోలీసులు మీకోసం" కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఎస్పీతో పాటు పోలీసు అధికారులకు గ్రామ మహిళలు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై గ్రామ ప్రజలు, యువతకు అవగాహన కల్పించారు. "గంజాయిపై యుద్ధం చేయాలి.. మార్పు వల్లే గంజాయిని సమాజం నుంచి దూరం చేయవచ్చు" అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నా లేదా మాదకద్రవ్యాల వ్యాపారం నిర్వహిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత అవసరమని, గంజాయి రహిత సమాజ నిర్మాణమే జిల్లా పోలీసుల లక్ష్యమని తెలిపారు. చదువు పట్ల ఉన్న ఆవశ్యకతను తెలియజేశారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి అని తెలిపారు. చదువు వల్ల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 50 పుస్తకాలు పెన్నులను అందజేయడం జరిగింది.

అదేవిధంగా నకిలీ బాబాలను, మంత్రాలను తంత్రాలను ఎలాంటి వైద్య అవసరం ఉన్న, ప్రభుత్వం గుర్తించిన ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.

అదేవిధంగా మంచి ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకోవాలని, పూర్వకాలంలో మన పూర్వీకులు తిన్నటువంటి జొన్న ఆహారాన్ని తీసుకోవాల్సిందిగా సూచించారు. రక్తహీనతతో బాధపడుతున్న వారు వైద్య పరీక్షలను చేయించుకుని, సరైన చికిత్సను తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న గ్రామానికి త్వరలోనే ఒక ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను అందజేయడం జరుగుతుందని దానిని గ్రామపంచాయతీ తరుపున సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

**గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు.**

దాదాపు ఆరు రంగాలలో నిష్ణాతులైన ఆదిలాబాద్ లోని ప్రైవేటు వైద్యుల బృందం చే గ్రామస్తులందరికీ ఉచితంగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ క్యాంపులో 200 మంది గ్రామస్తులు పాల్గొని జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, ఆప్తమాలజీ, డెంటల్, పీడియాట్రిషన్ విభాగాలలో వైద్య పరీక్షలను ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 200 మంది గ్రామస్తులు, మహిళలు, వృద్ధులు చిన్నారులు పాల్గొని వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, నార్నూర్ సీఐ అంజమ్మ, ఎస్సై శ్రీ సాయి, గాదిగూడ ఎస్ఐ రమ్య, డాక్టర్లు అశోక్,రమా అశోక్, గోపాల్, తౌఫిక్, వంశీ, చంద్రకాంత్, గ్రామ సర్పంచ్ రాథోడ్ సురేష్, పటేల్ కుమ్రా మాల్కో, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, యువతతో పాటు సుమారు 200 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 426 కిలోల గంజాయి పట్టివేత.. ఆరుగురు అరెస్ట్!

**- రూ.2.28 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం**
**- ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా ఎస్ఓటీ, దుండిగల్ పోలీసుల దాడి**
**- డీసీఎంకు ఎస్కార్ట్‌గా స్విఫ్ట్ కారు.. ఓఆర్ఆర్ ఎగ్జిట్5 వద్ద పట్టివేత**
**- ఇద్దరు పరారీ.. నిందితుల కోసం గాలింపు**







కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): ఒడిశా నుంచి మహారాష్ట్రకు భారీగా గంజాయిని తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా పోలీసులకు చిక్కింది. కుత్బుల్లాపూర్ జోన్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ), దుండిగల్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన దాడిలో 426 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2,28,87,350 ఉంటుందని పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శనివారం దుండిగల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఈ వివరాలను వెల్లడించారు.

*ఎస్కార్ట్‌గా స్విఫ్ట్ కారు.. డీసీఎంలో గంజాయి*

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లాకు చెందిన సురంగిని పరిచ్ఛా అలియాస్ సునీత (41) గంజాయిని సమకూర్చుకుని మహారాష్ట్రలోని సోలాపూర్‌కు తరలించేందుకు ముఠాతో కలిసి పథకం రూపొందించినట్లు తెలిపారు. వీఎ-13-డీయూ-5332 నంబరు గల డీసీఎం వాహనంలో గంజాయిని తరలిస్తూ.. ఎంహెచ్-02-ఇఎ-3300 నంబరు గల స్విఫ్ట్ కారును ఎస్కార్ట్‌గా వినియోగించినట్లు పేర్కొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు సెప్టెంబర్ 18న రాత్రి 8 గంటల సమయంలో ఓఆర్ఆర్ ఎగ్జిట్5, దుండిగల్ సర్వీస్ రోడ్డు వద్ద రెండు వాహనాలను అడ్డుకుని తనిఖీ చేశారు. డీసీఎంలో భారీగా గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

*ఆరుగురు అరెస్టు.. ఇద్దరు పరారీ*

ఈ కేసులో ఒడిశాకు చెందిన సురంగిని పరిచ్ఛా అలియాస్ సునీత (41)తో పాటు మహారాష్ట్రకు చెందిన బాలు గణపత్ కదం (52), ఉపాలబ్ధ్ మంగళేశ్ భోస్లే అలియాస్ వికాస్ భోస్లే (34), సమాధన్ గోకుల్ థోరట్ అలియాస్ సోము (30), రాజు చవాన్ (39), అరుణ్ బాబురావు చేండ్కే (30)లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అభినవ్ బాబు రాథోడ్, అభిజిత్ థాటే పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

*వాహనాలు, ఫోన్లు, నగదు స్వాధీనం*

నిందితుల నుంచి 426 కిలోల గంజాయి, డీసీఎం వాహనం, స్విఫ్ట్ కారు, మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి విలువ సుమారు రూ.2.28 కోట్లు ఉంటుందని వెల్లడించారు.

*భర్తపైనా గతంలో ఎన్‌డీపీఎస్ కేసు*

ప్రధాన నిందితురాలిగా పేర్కొన్న సురంగిని పరిచ్ఛా అలియాస్ సునీత భర్త రాహుల్ గతంలో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2025లో నమోదైన ఆ కేసులో ప్రస్తుతం ఖమ్మం జైలులో ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుత కేసులో గంజాయి సరఫరా వెనుక ఉన్న వ్యక్తులు, కొనుగోలుదారులు, నిందితుల మధ్య సంబంధాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

*కేసు నమోదు.. దర్యాప్తు ముమ్మరం*

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్ఓటీ సైబరాబాద్ డీసీపీ పి. శోభన్ కుమార్, మేడ్చల్ డివిజన్ ఏసీపీ చ. శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. అదనపు డీసీపీ ఎ. విశ్వ ప్రసాద్, దుండిగల్ ఇన్‌స్పెక్టర్ కె. నరసింహ, కుత్బుల్లాపూర్ జోన్ ఎస్ఓటీ, దుండిగల్ పోలీసు సిబ్బంది సమన్వయంతో నిందితులను పట్టుకున్నట్లు వెల్లడించారు. కేసు నంబర్ 931/2026లో ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(సీ) రెడ్‌విత్ 20(బి)(2)(సీ), 29 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# వినాయక నిమజ్జనోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

**- శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ**
**- ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు ఆదేశం**



నిజామాబాద్, సెప్టెంబర్ 19 : (విజన్ ఆంధ్ర ) ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ శనివారం గణేష్ శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని, నందిపేట మండలం ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని, ఆర్మూర్ లోని గుండ్ల చెరువును కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా గుంతలు పడిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగానే భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయకుల బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ అలీ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ, రవాణా, విద్యుత్, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# మార్కులే కాదు, మంచి మనుషులుగా తీర్చిదిద్దండి

**- ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పిలుపు**





తెలంగాణ స్టేట్ బ్యూరో,నాగర్ కర్నూల్,విజన్ ఆంధ్ర,సెప్టెంబర్ 19: చదువు చెప్పడం మాత్రమే కాదు, ఒక మంచి పౌరుడిని తయారు చేయడమే నిజమైన విద్య అని, విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలను పెంపొందించినప్పుడే విద్యకు సార్థకత చేకూరుతుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని వెల్మ ఫంక్షన్ హాల్ లో శనివారం రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, హిందీ బోధనను విద్యార్థులకు భయం కలిగించేలా కాకుండా ఇష్టం కలిగించేలా సరళంగా, ఆకర్షణీయంగా రూపొందించాలని సూచించారు. భాషల పరిరక్షణతోనే మన సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతాయని, అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కోరారు. కేవలం మార్కుల సాధనకే విద్య పరిమితం కాకుండా మంచి ఆలోచనా విధానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వానికి కొంత సమయం సహకారం అందించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూ హిందీ భాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడంతో పాటు దేశంలోని వివిధ భాషలు, సంస్కృతుల పట్ల గౌరవ భావన పెంపొందించాలని సూచించారు. జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో హిందీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసిన హిందీ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం హిందీ సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే, డీఈఓ చేతుల మీదుగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, రూప్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, నాయకులు హమ్ హరూన్, ఎండి బురహన్, షాకిర్ పాషా, జహంగీర్, నాగేశ్వరావు, రూప్ల నాయక్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# అటెండరా...మజాకా!

**- అట్రాసిటీ కేసుల పేరుతో అధికారులకు బెదిలింపులు.**




నిజామాబాద్, సెప్టెంబర్19 ( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ జిల్లా గ్రంథాలయంలో అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉద్యోగి, పై స్థాయి అధికారులను బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఏకంగా అనధికారికంగా ఆరు నెలలుగా విధులకు హాజరు కాకపోయినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై ప్రశ్నించిన పై స్థాయి అధికారిపై అట్రాసిటీ కేసు పెడతానంటూ బెదిరిస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వర్తించాల్సిన ఒక అటెండర్ పై స్థాయి అధికారులకే చుక్కలు చూపిస్తున్న వైనం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఏకధాటిగా విధులకు ఎగనామం పెడుతూ పూర్తి వేతనం ఇవ్వాలంటూ, అధికారులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పేరుతో బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం ఆఫీసులో ఉండాల్సిన సదరు వ్యక్తి ,ఆఫీసర్లు వాడే కార్లలో షికార్లు చేస్తూ అధికారులను శాసిస్తున్నాడని సమాచారం. విధి నిర్వహణలో నిలదీయాల్సిన ఉన్నతాధికారులు సైతం ఆయన బెదిరింపులకు భయపడి మిన్నకుండిపోతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ, అధికారులను మానసిక క్షోభకు గురిచేస్తున్న ఈ అటెండర్ పై తక్షణమే శాఖాపరమైన విచారణ జరిపి, సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రంథాలయంలోని ఓ అధికారి కోరుతున్నారు. ఆ కార్యాలయంలో అటెండర్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకుండా విధులకు డుమ్మా కొడుతున్నట్లు తెలుస్తుంది. తనను ప్రశ్నించిన వారిపై ఎదురు తిరిగి కేసు నమోదు చేయిస్తానంటూ బెదిరించడం, ఈ విషయాన్ని ఓ అధికారి బహిర్గతం చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. అటెండర్ బెదిరింపులపై ఆందోళనకు గురైన సదరు అధికారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అతని వేధింపులు తాళలేకపోతున్నామని, తక్షణమే అటెండర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నీరజ్ అపార్ట్‌మెంట్‌లో ఘనంగా కుంకుమ పూజ



విజన్ ఆంధ్ర(19)మల్కాజ్గిరి : మౌలాలి డివిజన్ సాయినాధపురం వెంకటేశ్వర నగర్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, నీరజ్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ ఉత్సవంలో అపార్ట్‌మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ వాసులంతా ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, కుంకుమ పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నీరజ్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆ గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు

## మహిళల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి బాధితులకు సత్వర న్యాయం చేయాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

- భార్యాభర్తల వివాదాల పరిష్కారంలో సున్నితంగా వ్యవహరించాలి
- వార్షిక తనిఖీలలో భాగంగా ఉమెన్ పోలీస్ స్టేషన్ పరిశీలన



ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో)మహిళల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలలో భాగంగా పరిశీలించారు. మొదటగా జిల్లా ఎస్పీకి పోలీస్ స్టేషన్ సిబ్బంది గౌరవ వందనాన్ని అందించి, అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మరియు ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి ప్రణయ్ కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, ఫిర్యాదుల పరిష్కార విధానం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిశుభ్రతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి మహిళా ఫిర్యాదుదారితో గౌరవంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని వెంటనే స్పందించి అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య తలెత్తే కుటుంబ వివాదాల విషయంలో అత్యంత సున్నితంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా కౌన్సెలింగ్, చట్టపరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. మహిళల రక్షణ, భద్రతకు ఉమెన్ పోలీస్ స్టేషన్ కీలకమని పేర్కొంటూ, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని బాధితుల్లో విశ్వాసం కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, కేసుల దర్యాప్తును నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి ప్రణయ్ కుమార్, ఏఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా మాజీమంత్రి స్వర్గీయ చిలుకూరి రామచంద్ర రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసిన ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్



ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో లిచిల్కూరి లక్ష్మారెడ్డిలి, లిఅల్లూరి సంజీవరెడ్డి నివాసంలో నిర్వహించిన తేనేటి విందుకు ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ లి, ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి స్వర్గీయ లిశ్రీ చిలుకూరి రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అల్లూరి సంజీవరెడి, చిలుకూరి లక్ష్మారెడ్డి, మరియు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుష సతీష్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ లిశ్రీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ స్టేట్ వైస్ చైర్మన్ లిదుర్గం శేఖర్‌లి, టీటీడీ మాజీ బోర్డు మెంబర్ లిబెజ్జంకి అనిల్ కుమార్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, డీసీసీ జనరల్ సెక్రటరీ సంజయ్‌లి, మాజీ జడ్పీటీసీ లిగోక గణేష్ రెడ్డి, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు లితొడసం దౌలత్ రావులి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిడేరా కృష్ణ రెడ్డిలి, రుక్మ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంపూర్ టీ లో కలెక్టర్ రాజర్షి షా వినాయకునికి ప్రత్యేక పూజలు

- ప్రకృతి పూజతోనే సంస్కృతి పరిరక్షణ: జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో)వినాయక నవరాత్రుల సందర్భంగా శుక్రవారం భోరాజ్ మండలం రాంపూర్(టి) గ్రామంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకున్న ఆయన, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం మండపంలో 2,100 దీపోత్సవ వేడుకలను మొదటి జ్యోతి వెలిగించి ప్రారంభించి, గ్రామ ప్రజలతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాంపూర్ గ్రామంలో ఇంత ఘనంగా, నిష్టతో గణేష్ ఉత్సవాలు జరగడం అభినందనీయమని కొనియాడారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం మన సంప్రదాయమని, ఇదే స్ఫూర్తిని జిల్లాలోని మిగతా గ్రామాలు సైతం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, మంచి సంకల్పంతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు సింగ్, సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువజన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో పకడ్బందీగా ఎస్ఐఆర్...

- 1,13,945 మంది ఓటర్ల గుర్తింపు...
- 61,593 అనర్హుల తొలగింపు..
- 85,434 మందికి నోటీసులు.. 45 వేల మంది పత్రాల సమర్పణ...

మేడ్చల్ జిల్లా/బోడుప్పల్,సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఓటర్ల జాబితాను మరింత కచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు బోడుప్పల్ సర్కిల్ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఆర్ఐ) ప్రక్రియను అధికారులు పకడ్బందీగా కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా ఎస్ఐఆర్ కింద ఇంటింటి స్థాయిలో ఓటర్ల వివరాల పరిశీలన, నమోదుల ధ్రువీకరణ, అవసరమైన పత్రాల స్వీకరణ ప్రక్రియను బోడుప్పల్ సర్కిల్‌లో అధికారులు చేపట్టారు. సర్కిల్ పరిధిలో నమోదైన 1,75,538 మంది ఓటర్ల వివరాలను పరిశీలించగా, మరణించినవారు, ఇతర ప్రాంతాల్లో ఓటు కలిగి ఉన్నవారు, ద్వంద్వ నమోదులు తదితర కారణాలతో 61,593 నమోదులను తొలగించారు. ప్రస్తుతం గుర్తించిన 1,13,945 మంది ఓటర్ల వివరాల ధ్రువీకరణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా 85,434 మందికి నోటీసులు జారీ చేయగా సుమారు 45 వేల మంది సంబంధిత పత్రాలను సమర్పించారు. మిగిలిన వారి నుంచి కూడా పత్రాలను స్వీకరించి ధ్రువీకరణ పూర్తి చేయనున్నారు. పత్రాల పరిశీలన అనంతరం అర్హత ఉన్న నమోదులను కొనసాగిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నమోదులపై తగిన చర్యలు తీసుకుని ఓటర్ల జాబితాను తుది రూపంలో సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### డివిజన్ల వారీగా నోటీసుల వివరాలు

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో నాలుగు డివిజన్లలో మొత్తం 85,434 నోటీసులు జారీ చేశారు.

డివిజన్1 : 30,590
డివిజన్2 : 19,765
డివిజన్3 : 15,239
డివిజన్4 : 19,840

### ఓటర్లకు అధికారుల సూచనలు

నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందకుండా, నిర్ణీత గడువులో సంబంధిత పత్రాలను సమర్పించాలని అధికారులు సూచించారు. తమ ఓటరు వివరాలు, చిరునామా తదితర సమాచారం సరిగ్గా ఉందో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు. ఏవైనా మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఎన్నికల అధికారి (ERO/AERO) వద్ద నిబంధనల ప్రకారం తెలియజేయాలని సూచించారు.

### ప్రజలు సహకరించాలి

ఎస్ఆర్ఐ ప్రక్రియలో అధికారులు చేపడుతున్న ఇంటింటి పరిశీలనకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవడంతో పాటు,అవసరమైన పత్రాలు, సమాచారాన్ని అధికారులకు త్వరగా అందించడం ద్వారా ప్రక్రియ సహజగా సహకరించాలని కోరారు.






### ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మృతులు, ఇతర ప్రాంతాల్లో ఓటు ఉన్నవారు, డబుల్ నమోదులను క్షేత్రస్థాయిలో గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించినట్లు వివరించారు. ప్రస్తుతం గుర్తించిన ఓటర్లకు సంబంధించి ధ్రువీకరణ కొనసాగుతోందని, నోటీసులు అందుకున్న వారు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. పత్రాల పరిశీలన అనంతరం అర్హులైన ఓటర్ల నమోదులను కొనసాగిస్తూ, అనర్హమైన నమోదులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**- డీప్యూటీ కమిషనర్ ఏ శైలజ**

## బీరం లక్ష్మారెడ్డికి కేటీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతల ఘన నివాళి




కొల్లాపూర్ సెప్టెంబర్ 19 :(విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పితృవియోగం పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , పార్టీ ముఖ్య నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం స్వర్గస్థులైన హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డికి పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శనివారం ఘనంగా నివాళులర్పించారు. సింగోటం గ్రామంలోని బీరం లక్ష్మారెడ్డి వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న కేటీఆర్, అక్కడ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, బీరం హర్షవర్ధన్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ పుట్టెడు దుఃఖం నుండి తేరుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోతేపల్లిలో పారిశుద్ధ్యం పడకేసింది

- రోడ్లపై మురుగు, ఇండ్లలో రోగాలు!
- డ్రైనేజీ క్లీనింగ్ పేరుతో తూతూ మంత్రం
- డబుల్ రోడ్డు మధ్య అడ్డగోలు మట్టి
- గ్రూపుల్లో స్టేటస్ లు తప్ప గ్రామంలో పని శూన్యం




తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర,సెప్టెంబర్ 19: పోతేపల్లి గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా పడకేసింది. గ్రామంలో ఎక్కడ చూసినా నీటి నిల్వలు, రోడ్లపైకి వస్తున్న మురికి నీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద విపరీతంగా పెరిగి జనాలు అనారోగ్యం పాలవుతున్నారు. డ్రైనేజీల క్లీనింగ్ అంటే కేవలం పైపైకి కనిపించే చెత్తను తీసి ఫోటోలకు ఫోజులివ్వడమే తప్ప, లోపల పేరుకుపోయిన పూడికను తీయడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చిన్న వర్షానికే డ్రైనేజీలు పొంగి మురుగు నీరు రోడ్లపైకి వస్తోంది. ఇక డబుల్ సీసీ రోడ్డు డివైడర్ మధ్యలో మట్టి పోయడంలో కూడా అడ్డగోలుగా వ్యవహరించారు. మట్టిని పూర్తిగా నింపకుండా అక్కడ కొద్దిగా, ఇక్కడ కొద్దిగా పోసి వదిలేశారు. దీంతో వర్షపు నీరు, వేస్ట్ వాటర్ ఎటు పోకుండా రోడ్లపైనే నిలిచిపోతోంది. గ్రామంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు క్లిష్టంగా ఉన్నా, నీటి పొదుపు చర్యలు పాటించకుండా నీటిని ఇష్టం వచ్చినట్లు వృథా చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. తుమ్మినా, దగ్గినా గ్రూపుల్లో పెద్ద పెద్ద స్టేటస్ లు పెట్టుకునే లీడర్లకు గ్రామంలోని ఈ దుస్థితి మాత్రం కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. చిన్న చిన్న పనులకే ఆపసోపాలు పడుతున్న వీరు, రేపు పెద్ద పెద్ద పనులు ఏం చేస్తారని గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. "ఆర్నెల్లు కట్టేసాము, నేర్చుకుని మూలకున్న ముసలమ్మను ఈడ్చి కొట్టినట్లుంది ఊర్లో పరిస్థితి" అని ఓ వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఊరి గురించి పట్టించుకునే నాథుడే లేడా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది పోతేపల్లి పాలకులకు చెంపపెట్టు - ఇప్పటికైనా మేల్కోండి!

## ఘనంగా అన్నప్రసాద వితరణ..




హైదరాబాద్ సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర ప్రతినిధి : ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో 59వ వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం నాడు గణపతికి ప్రత్యేక పూజలు, నైవేద్య సమర్పణ మహా హారతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ ఏర్పాటుకు సహకరించిన ఈ.రేవంతి, ఈ.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మిత్ర యువజన సంఘం తరపున శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, ప్రతినిధులు బి.కోటేశ్, బి.నితిన్ చారి, రిషిరాజ్, బి.వెంకటేష్, కె.సరోజ్, దుర్గా ప్రసాద్, బి.శివ, ముకేష్, సాయి, సుశ్రీత్, నిక్షిత్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. దాదాపు 550 మంది స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# 8 మంది నుండి 50 మందికి... కేశవగూడ సర్కారు బడి అద్భుతం

- ఆ బడి వెనుక ఒక గురువు కృషి, ఒక తల్లి దాతృత్వం!
- కూతుళ్ల పుట్టినరోజును పేద విద్యార్థులతో పంచుకున్న జ్యోతిరెడ్డి
- విద్యార్థుల సంఖ్య పెంచిన హెచ్ఎం మాధవరెడ్డికి గ్రామస్తుల నీరాజనం




తెలంగాణ స్టేట్ బ్యూరో,షాబాద్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు మూతపడే స్థితిలో ఉన్న ఒక సర్కారు బడి... నేడు 50 మంది చిన్నారులతో కళకళలాడుతోంది. ఆ బడి కథ వెనుక ఒక ఉపాధ్యాయుడి తపన ఉంది, ఒక తల్లి మానవత్వం ఉంది. షాబాద్ మండలం కేశవగూడ ఎంపీపీఎస్ పాఠశాల ప్రస్తుతం జిల్లాలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పాఠశాలలో గతంలో కేవలం 8 మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారు. అలాంటి పాఠశాలను ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి తన కృషి, పట్టుదలతో 50 మంది విద్యార్థులున్న పాఠశాలగా మార్చారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి, ప్రభుత్వ బడిపై నమ్మకం కల్పించి విద్యార్థులను చేర్పించారు. ఆయన కృషికి గుర్తింపుగా ఇటీవలే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు కూడా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన కృషికి తోడుగా మానవత్వం తోడైంది. హైదరాబాద్ కు చెందిన సామాజిక వేత్త జ్యోతిరెడ్డి తమ ఇద్దరు కూతుళ్ల పుట్టినరోజును కేకులతో కాకుండా, ఈ పేద విద్యార్థులతో జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం పాఠశాలకు వచ్చి 50 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, బూట్లు పంపిణీ చేసి చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపారు. "ప్రైవేట్ స్కూళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా మా పిల్లలు కూడా స్పోర్ట్స్ డ్రెస్సుల్లో ఉండాలని ఇచ్చాము" అని జ్యోతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హెచ్ఎం మాధవరెడ్డిని ప్రత్యేక కుర్చీ బహూకరించి ఘనంగా సన్మానించారు. బాలూర కాంప్లెక్స్ హెచ్ఎం బాల్ రాజ్, సర్పంచ్ ఒగ్గు రాజయ్య, ఉప సర్పంచ్ లావణ్య, ఉపాధ్యాయుడు పాండు తదితరులు పాల్గొని - ఒక ప్రభుత్వ బడిని ఇలా కాపాడుకున్నందుకు గ్రామం గర్వించాలని అన్నారు. ఇది కేవలం బట్టల పంపిణీ కాదు - ఒక ప్రభుత్వ బడి బతుకు కథ! అంటూ స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## పట్టభద్రుల ఓటరు జాబితా పునఃసిద్ధీకరణకు షెడ్యూల్ విడుదల


- కలెక్టర్ బోర్ఖడే హేమంత్ వాసుదేవరావు.




ములుగు, సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర ప్రతినిధి : శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితా పునఃసిద్ధీకరణ షెడ్యూల్ విడుదలైందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. 01-11-2026 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి 3 ఏళ్లు అయిన వారు అర్హులని, వారు ఈ నెల 28 నుండి నవంబర్ 6 వరకు ఫారం-18లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాధారణ ఓటరు జాబితాలా ఇది శాశ్వతం కాదని, ప్రతి ఎన్నికకు ముందు పాత జాబితా రద్దవుతుందని, గతంలో ఓటు ఉన్నవారు కూడా తప్పనిసరిగా మళ్లీ నమోదు చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఎఫ్‌డిడిఐ హైదరాబాద్ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ కాన్క్లేవ్ 2026"

హైదరాబాద్ సెప్టెంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్): పరిశ్రమ విద్యాసంస్థల భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభను నిర్మించడానికి హైదరాబాద్ లోని ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డిడిఐ), శనివారంనాడు హైదరాబాద్ లోని హైటెక్ సిటీ, లెమన్ ట్రీ లోని బాల్‌రూమ్‌లో "ప్రతిభను అనుసంధానించడం, భాగస్వామ్యాలను నిర్మించడం" అనే ఇతివృత్తంతో ఎఫ్‌డిడిఐ హైదరాబాద్ ఇండస్ట్రీ కాన్క్లేవ్ 2026 ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పరిశ్రమ, విద్యాసంస్థలు, ప్రభుత్వం, వృత్తిపరమైన పర్యావరణ వ్యవస్థ నుండి ప్రతినిధులు హాజరయ్యారు. పరిశ్రమ విద్యాసంస్థల సహకారాన్ని బలోపేతం చేయడం, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడం, లోతైన సంస్థాగత భాగస్వామ్యాలకు అవకాశాలను సృష్టించడం వంటి అంశాలపై విద్యాసంస్థలు, పరిశ్రమ నాయకులు, ప్రభుత్వ భాగస్వాముల మధ్య అర్థవంతమైన చర్చలకు ఈ కాన్క్లేవ్ ఒక వేదికను అందించింది. ఈ ఇండస్ట్రీ కాన్క్లేవ్ లాంఛనప్రాయంగా దీప ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది, అనంతరం ఎఫ్‌డిడిఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నరసింహుగరి తేజ్ స్వాగతోపన్యాసం సంస్థాగత ప్రదర్శన చేశారు.



లోహిత్ రెడ్డి (ఐఏఎస్). ఈ ప్రారంభ సమావేశంలో ఎఫ్‌డిడిఐ ఛైర్మన్, ఏఎఫ్‌పిఎల్ గ్లోబల్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రాజేంద్ర కుమార్ జలన్, ఎన్ఐఎఫ్టి హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ అన్నాజీ శర్మ ఇతర ప్రముఖులు ప్రసంగించారు. డిజైన్, టెక్నాలజీ, రిటైల్, ప్రతిభ అభివృద్ధి రంగాలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు, సవాళ్లను ప్రస్తావిస్తూ, పరిశ్రమలపై దృష్టి సారించిన ప్యానెల్ చర్చల శ్రేణి ఈ సదస్సులో ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మొదటి ప్యానెల్ చర్చ, "మేక్ ఇన్ ఇండియా నుండి డిజైన్ ఇన్ ఇండియా వరకు: ఇంజనీరింగ్ ది నెక్స్ట్ లీప్," భారతదేశ ఉత్పాదక సృజనాత్మక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో డిజైన్, ఆవిష్కరణ, పారిశ్రామిక సామర్థ్యాల యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రపై చర్చించడానికి నిపుణులను ఒకచోట చేర్చింది. రెండవ ప్యానెల్, "క్యాంపస్ నుండి కార్పొరేట్ వరకు: పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభను సహ-సృష్టించడం," మారుతున్న కార్యస్థలానికి అవసరమైన నైపుణ్యాలు మరియు అనుభవంతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి విద్యా సంస్థలు పరిశ్రమల మధ్య సన్నిహిత సహకారంపై దృష్టి సారించింది. ఈ సదస్సులో ప్రముఖ సంస్థలు యూనివర్సిటీలు ,నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, ఎ.వి. థామస్ లెదర్ అండ్ అలైడ్ ప్రొడక్ట్స్, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నిఫ్ట్ హైదరాబాద్ నుండి విశిష్ట వక్తలు మోడరేటర్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గ్రీన్ సిగ్నల్.. పట్టణంలో రెడ్ సిగ్నల్..!

- బోథ్ అధ్యక్ష పదవిపై కాంగ్రెస్ లో వేడి..!
- ఆ ఒక్క పేరు ప్రకటిస్తే.. వర్గపోరు ముదిరేనా..?




ఆదిలాబాద్ డెస్క్ (బోథ్) సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : బోథ్ మండల కాంగ్రెస్ పార్టీలో కమిటీల ఎంపిక ప్రక్రియ ఊహించని మలుపు తిరిగింది. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో అధిష్టానం రంగంలోకి దిగింది. మండలంలోని అన్ని గ్రామాలకు కమిటీలను ఏకగ్రీవంగానో, లేదా సయోధ్యతోనో ఎంపిక చేసి జాబితాను విడుదల చేసింది. గ్రామాల్లో ఎలాంటి వివాదాలు లేకుండా ప్రక్రియ ముగియడంతో నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.కానీ, అసలు కథ బోథ్ పట్టణ (మండల కేంద్రం) కమిటీ దగ్గరకు వచ్చేసరికి మొదటికొచ్చింది. బోథ్ పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పదవి కోసం ఇద్దరు ముగ్గురు కీలక నేతలు పట్టుబడుతుండటంతో అక్కడ తీవ్ర పోటీ నెలకొంది. ఎవరికి వారు తమకే పదవి దక్కుతుందని ధీమాగా ఉండటమే కాకుండా, తమ అనుచరులతో అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. వర్గపోరు భయంతోనే బ్రేక్ పడింది ఏ ఒక్కరి పేరు ప్రకటించినా గ్రూపు రాజకీయాలు పెచ్చరిల్లి, పార్టీ కేడర్‌లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడే ప్రమాదం ఉందని జిల్లా నాయకత్వం గ్రహించింది. పట్టణంలో గ్రూపుల తగాదాలు మిగతా గ్రామాలపై పడకూడదనే ఉద్దేశంతో, ప్రస్తుతానికి బోథ్ పట్టణ కమిటీ ప్రకటనపై కాంగ్రెస్ పెద్దలు బ్రేక్ వేశారు. అందరినీ కూర్చోబెట్టి, సయోధ్య కుదిర్చిన తర్వాతే తుది పేరును ప్రకటించాలని హైకమాండ్ యోచిస్తోంది. గ్రామాల్లో జోష్ నింపిన కాంగ్రెస్.. మరి ఈ 'బోథ్ పట్టణ' పీఠాన్ని ఎవరికి కట్టబెట్టి ఈ పంచాయితీని ముగిస్తుందో చూడాలి.


# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పారదర్శకతపై ప్రశ్నలు..!

- కమిషనర్ తీరుపై కౌన్సిలర్ల అసంతృప్తి?
- తీసుకున్న నిర్ణయాలు ఏమిటి? అమలు జరుగుతుంది ఏమిటి?
- సామాన్యులకు దూరంగా కీలక సమాచారం...
- కమిషనర్ గారు జవాబుదారీగా ఉండండి అంటున్న కౌన్సిలర్లు...



పటాన్ చెరు, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర ) : ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పరిపాలనా వ్యవహారాలపై ప్రస్తుతం తీవ్ర చర్చ నడుస్తోంది. మున్సిపాలిటీలో తీసుకుంటున్న పలు నిర్ణయాలు, అమలు చేస్తున్న పనుల తీరుపై కౌన్సిలర్లు, ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు సమాచారం.ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ వ్యవహార శైలిపై పలువురు కౌన్సిలర్లు ప్రశ్నలు లేవనెత్తుతున్నట్లు తెలుస్తోంది. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు, సామాన్య ప్రజలకు అందాల్సిన కీలక సమాచారం విషయంలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.కౌన్సిల్ సమావేశాలలో కౌన్సిలర్లు లేవనెత్తిన అంశాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? వాటికి సంబంధించిన పూర్తి వివరాలను, నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్ల సూచనలకు, అభ్యంతరాలకు తగిన ప్రాధాన్యత లభిస్తోందా? లేదా? అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. మరోవైపు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దాఖలయ్యే దరఖాస్తుల విషయంలోనూ స్పష్టత అవసరమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్టీఐ ద్వారా కోరిన సమాచారాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం, నిర్ణీత గడువులోపు అందిస్తున్నారా? దరఖాస్తుదారులకు సరైన, పూర్తి సమాధానాలు ఇస్తున్నారా? లేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయా? అన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. ఇక ఇక్కడి అధికారుల తీరు కూడా అదేవిధంగా ఉందన్నది ప్రజల్లో ఉన్న చర్చ.. మున్సిపల్ కమిషనర్ బాటలోనే అధికారులు సైతం నడుకుంటున్నారని, అందుకే తమ మున్సిపాలిటీలో ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని, పాదర్శకత లోపించడంతో అవినీతి భారీగా జరుగుతుందన్న అనుమానాలు ఉన్నాయంటున్నారు. కౌన్సిలర్ల అభ్యంతరాలపై కమిషనర్ స్పందన ఏమిటి? ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంలో మున్సిపాలిటీ అనుసరిస్తున్న విధానం ఏమిటి?. మున్సిపల్ వ్యవహారాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందుతోందా?ఈ ప్రశ్నలకు మున్సిపల్ అధికారులు, ముఖ్యంగా కమిషనర్ స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. దీనిపై అధికారుల వివరణ కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. మరి ఇప్పటికైనా ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్తోపాటూ అక్కడి అధికారులు తమపై వస్తున్న ఆరోపణలకు సరైన సమాధానం చెబుతారో లేదో వేచి చూడాలి.

## ఏటూరునాగారంలో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొర్ర సుమలత.



ఏటూరునాగారం సెప్టెంబర్ 19, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన ఇరుప సుజాత-రమేష్ కుటుంబాన్ని బీజేపీ ములుగు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కొర్ర సుమలత తక్షణమే స్పందించి పరామర్శించారు. కాలిపోయిన ఇంటిని, జరిగిన ఆస్తి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని నింపారు. అగ్నిప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన కుటుంబానికి తమ వంతుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు రాణి, రమా, మహిళా ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి విపక్షమే ఊపిరి...!!

- ఏకపక్ష సభతో ప్రమాదమేనా?
- ప్రశ్నించే గొంతు కరువు
- చట్టాలపై పర్యవేక్షణకు విఘాతం
- జవాబుదారీతనానికి సవాల్
- చర్చలే ప్రజాస్వామ్య బలం
- భిన్నాభిప్రాయాలకు తావెక్కడ?



*ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురావడంలో విపక్షం బాధ్యత ఎంతో కీలకం. ప్రతిపక్ష స్వరం బలహీనపడితే శాసనసభలో చర్చలు, జవాబుదారీతనం, ప్రజా ప్రయోజనాల పర్యవేక్షణపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష ప్రాధాన్యం, ఏకపక్ష పాలన వల్ల ఎదురయ్యే అవకాశాలు, ప్రజాస్వామ్య భవిష్యత్తుపై "విజన్ ఆంధ్ర" రాజకీయ విశ్లేషణ...*

హైదరాబాద్ ( పొలిటికల్ డెస్క్), సెప్టెంబర్ 19: ప్రజాస్వామ్య దేవాలయంలో ఏకపక్ష మౌనం. ప్రతిపక్షం లేని శాసనసభ ఇస్తున్న ప్రమాద హెచ్చరిక. చరిత్ర పుటలను తిరగేస్తే, రోమన్ సెనేట్ నుంచి ఆధునిక పార్లమెంట్ల వరకు ప్రజాస్వామ్యానికి అసలైన జీవనాడి 'ప్రతిపక్షం' అనే విషయం స్పష్టమవుతుంది. కానీ, నేడు కొన్ని శాసనసభలలో ప్రతిపక్షాల గొంతు మూగబోతుండటం, అధికార పక్షం మాత్రమే ఏకచ్ఛత్రాధిపత్యం చలాయిస్తుండటం ప్రజాస్వామ్య ప్రియులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న పరిణామం. ఈ రాజకీయ శూన్యత మన వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఒకసారి సమీక్షించుకుందాం.

**ప్రతిపక్షం లేకపోవడం వల్ల జరిగే తీవ్రమైన వైఫల్యాలు**

**ప్రశ్నించే గొంతు కరువై**

అసెంబ్లీలో అధికార పార్టీని నిలదీసే విపక్షం లేకపోతే, సభ కేవలం ఏకపక్ష ప్రశంసల వేదికగా మారుతుంది.

**చట్టాలలో లోపాలు**

ప్రజాధనాన్ని వెచ్చించి చేసే చట్టాలు మరియు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా, హడావుడిగా ఆమోదం పొందే ప్రమాదం ఉంది.

**నిరంకుశ ధోరణులు**




సభలో భిన్నాభిప్రాయాలకు తావులేకపోవడం వల్ల పాలకులలో జవాబుదారీతనం లోపించి, నియంతృత్వ పోకడలకు బీజం పడుతుంది.

**ప్రజాస్వామ్య ఆత్మహత్య**

"ప్రతిపక్షం లేని సభ, ప్రాణం లేని శరీరంతో సమానం" అనే నానుడి నిజమవుతూ, ప్రజల అసంతృప్తి బయటకు రాక ఉక్కుపాదం కింద నలిగిపోతుంది.



**నాణేనికి మరోవైపు: స్వల్పకాలిక భ్రమాత్మక ప్రశాంతత**

**అవాంతరాలు లేని పాలన**

నిరసనలు, సభ వాయిదాలు, వెల్ లోకి దూసుకెళ్లే దృశ్యాలు లేకపోవడం వల్ల సభా సమయం పూర్తిగా ప్రభుత్వ బిల్లుల ఆమోదానికే కేటాయించబడుతుంది.

**వేగవంతమైన నిర్ణయాలు**

చర్చల పేరిట కాలయాపన జరగకుండా, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కీలక నిర్ణయాలు క్షణాల్లో తీసుకోబడతాయి.

**చరిత్ర మనకు నేర్పిన పాఠం**

బ్రిటిష్ పార్లమెంటరీ చరిత్రలో విపక్ష నేత పాత్రను అధికారికంగా గుర్తించడం వెనుక బలమైన కారణం ఉంది. మహాకవి మిల్టన్ అన్నట్లు, స్వరాజ్యంలో భిన్నాభిప్రాయాలే పురోగతికి మెట్లు. విపక్షం లేని ఏ రాజకీయ వ్యవస్థ కూడా శాశ్వతంగా నిలదొక్కుకున్న దాఖలాలు చరిత్రలో లేవు. నేడు ప్రతిపక్ష శూన్యత కేవలం రాజకీయ పార్టీల వైఫల్యం మాత్రమే కాదు, అది మన ప్రజాస్వామ్య దృఢత్వానికి ఎదురవుతున్న అతిపెద్ద సవాల్. పాలకులే ప్రత్యామ్నాయ స్వరాన్ని గౌరవించినప్పుడే, అసలైన ప్రజాస్వామ్య సౌధానికి పునాదులు గట్టిగా ఉంటాయి.

ఈ ఏకపక్ష రాజకీయ వాతావరణం భవిష్యత్ తరాల పౌర హక్కులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అందరూ ఊహించినదే.

**- గడ్డం సంతోష్ రాజ్**

**స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర**

# ఆమె "రుణ రహస్యం"..?

## పొదుపు ఆమెది.. రుణం మరొకరిదా..?

- తీసుకోని రుణానికి.. పింఛన్ ఖాతాకు తాళం ఎందుకు..?
- పింఛన్ ఖాతాలో పదో సభ్యురాలిగా ఆమెను చేర్చిందెవరు.?
- యే రుణం తీసుకోని మహిళ లక్షల రుణగ్రహీతగా ఎలా మారింది..!
- ఆమె చనిపోయిన తర్వాత బయటపడుతున్న నిజాలు..
- ""రుణ రహస్యం" పై "విజన్ ఆంధ్ర" అందిస్తున్న ప్రత్యేక కథనం..!



చింతకాని, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : పేద మహిళకు అండగా నిలవాల్సిన వ్యవస్థలోనే ఆమె పేరుతో ఇతరులు రుణ వ్యవహారం నడిపించారా అనే అనుమానాలు ఇప్పుడు ఖమ్మం జిల్లాలో తీవ్ర చర్చకు దారితీశాయి. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన కర్రీ అనసూయమ్మ ప్రభుత్వ పింఛన్‌పై ఆధారపడి జీవిస్తుండగా 2023లో తొమ్మిది మంది సభ్యులతో ఉన్న పొదుపు లక్ష్మి సంఘంలో పదో సభ్యురాలిగా ఆమెను చేర్చినట్లు గ్రామ దీపిక చెప్పినట్లు బాధిత కుటుంబం పేర్కొంటోంది. సంఘానికి సుమారు రూ14 లక్షల రుణం మంజూరైనప్పటికీ అనసూయమ్మకు ఆ రుణంలో ఎలాంటి ప్రయోజనం అందలేదని ఆమె కేవలం పొదుపు సొమ్ము మాత్రమే చెల్లించిందని గ్రామ దీపిక తెలిపినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

అయితే ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది అనసూయమ్మకు రుణం ఇవ్వకపోతే ఆమె పేరుతో రుణ పత్రాల్లో ఏం చూపించారు..! ఆమె సమ్మతి లేకుండా రుణ ప్రక్రియ ఎలా పూర్తయింది.? ఆమె సంతకం లేదా వేలిముద్ర తీసుకున్నారా? రుణం విడుదలైన సొమ్ము ఎవరికి చేరింది. తొమ్మిది మంది సభ్యులే ఆ మొత్తాన్ని వినియోగించుకున్నారనే సమాచారం నిజమైతే పదో సభ్యురాలిగా అనసూయమ్మను చేర్చిన వ్యవహారంలో లీడర్ పాత్ర ఏమిటి? గ్రామ దీపిక పాత్ర ఏమిటి రుణం మంజూరు చేసే సమయంలో బ్యాంకు



మేనేజర్ మరియు సిబ్బంది ఏం పరిశీలించారు అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. రుణం తీసుకోలేదని అనసూయమ్మ చెప్పినప్పటికీ టీజీవీబీ బ్యాంకు మేనేజర్ ఆమె ఖాతాను హోల్డ్‌లో పెట్టారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తనకు రుణం రాలేదని చెబుతున్న మహిళ ఖాతాను హోల్డ్‌లో పెట్టే ముందు బ్యాంకు వద్ద ఉన్న ఆధారాలను ఆమెకు చూపించారా..! రుణం విడుదలైన విధానం పరిశీలించారా లేక కేవలం రుణ ఖాతాలో పేరు ఉందనే కారణంతోనే పింఛన్ ఖాతాను నిలిపివేశారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఒకవైపు అనసూయమ్మకు రుణ ప్రయోజనం దక్కలేదని చెబుతుండగా మరోవైపు అదే రుణం పేరుతో ఆమె పింఛన్ నిలిచిపోవడం వ్యవహారంలో వైరుధ్యాలను బయటపెడుతోందని బాధితులు అంటున్నారు. అనసూయమ్మ అనారోగ్యంతో ఉండి వైద్యం కోసం డబ్బులు అవసరమైన సమయంలో పింఛన్ సొమ్ము అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. తనకు రావాల్సిన పింఛన్ సొమ్ము కోసం బ్యాంకుల చుట్టూ గ్రామ దీపికల చుట్టూ తిరుగుతూ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు ప్రయత్నించినప్పటికీ స్పష్టమైన పరిష్కారం లభించలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. పింఛన్ కోసం ఒకవైపు బ్యాంకు మరోవైపు గ్రామ దీపికల వద్దకు వెళ్లి తిరిగి తిరిగి చివరకు అనసూయమ్మ ప్రాణాలు కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు రుణం రాలేదని చెబుతున్న మహిళకు రుణ బాధ్యత ఎలా వచ్చిందో పింఛన్ ఖాతాను ఎందుకు నిలిపివేశారో తన జీవితకాలంలోనే స్పష్టత రాలేదని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

అనసూయమ్మకు జరిగిన అన్యాయంపై అధికారులు తక్షణమే స్పందించి రుణ పత్రాలు ఖాతా వివరాలు రుణ సొమ్ము విడుదలైన విధానం సభ్యత్వ నమోదు వివరాలు మరియు ఖాతా హోల్డ్‌కు సంబంధించిన ఆధారాలను పరిశీలించి వాస్తవాలను బయటపెట్టాలని వారు కోరుతున్నారు. అనసూయమ్మకు న్యాయం చేయడంతో పాటు ఆమె పేరుతో రుణ వ్యవహారం నడిపినట్లు విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# మధ్యవర్తిత్వంతో కేసులకు శీఘ్ర పరిష్కారం

- డబ్బు, సమయాన్ని వృధా చేసుకోవద్దు
- అక్టోబర్ 1 నుంచి 'మధ్యవర్తిత్వం 3.ఓ' ప్రచారం
- విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర) కోర్టుల్లో కేసులు ఉన్న వారు సుదీర్ఘ కాలం డబ్బు, సమయాన్ని వృధా చేసుకోకుండా మధ్యవర్తిత్వ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ బాకరాజు శ్రీనివాసరావు సూచించారు. కేంద్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అక్టోబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్న 'మధ్యవర్తిత్వం 3.ఓ' ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా అధికార సంస్థ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

***స్వేచ్ఛాయుత వాతావరణంలో పరిష్కారం***



సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 89 కింద పరిగణించబడిన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార పద్ధతులలో మధ్యవర్తిత్వం అత్యంత కీలకమైనదని జిల్లా జడ్జ్ వివరించారు. తటస్థమైన మూడో వ్యక్తి (మధ్యవర్తి) ఇరు పక్షాల నడుమ సంప్రదింపులు జరిపి, విచారణ దాకా వెళ్లకుండానే సృజనాత్మకంగా వివాదాలను పరిష్కరించుకోవడానికి సహాయపడతారని తెలిపారు. మధ్యవర్తి ఏ నిర్ణయాన్నీ బలవంతంగా రుద్దరని, తీర్పు చెప్పే అధికారాన్ని ఇరు వర్గాలకే వదిలేస్తూ ఇద్దరికీ ఆమోదయోగ్యమైన రీతిలో రాజీ కుదిరుస్తారని పేర్కొన్నారు.

***వనపర్తి జిల్లాలో 15 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు***

వనపర్తి జిల్లాలో ప్రస్తుతం 15 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. వైవాహిక వివాదాలు, వినియోగదారుల సమస్యలు, ఆస్తి-భూ వివాదాలు, కుటుంబ మరియు ఆర్థిక వివాదాలు ఉన్న వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి మధ్యవర్తిని కోరవచ్చని సూచించారు. రాజీకి ఆస్కారం ఉందని కోర్టుకు అనిపిస్తే న్యాయమూర్తి నేరుగా కేసును మధ్యవర్తిత్వానికి పంపవచ్చని, లేదా ఇరు పక్షాలు విజ్ఞాపన పత్రం దాకా చేసి మధ్యవర్తిత్వాన్ని కోరవచ్చని తెలిపారు.

***మధ్యవర్తిత్వంతో బహుళ ప్రయోజనాలు***

నామమాత్రపు రుసుముతో సత్వర పరిష్కారం లభిస్తుంది. రాజీ కుదిరితే భవిష్యత్తులో వ్యాజ్య ఖర్చులు ఉండవు. మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కారమైతే కట్టిన కోర్టు ఫీజును తిరిగి వాపసు పొందే వెసులుబాటు ఉంటుంది. ప్రతికార భయం లేకుండా పార్టీలు తమ అభిప్రాయాలను నేరుగా, అనధికారికంగా, గోప్యంగా వ్యక్తపరచవచ్చు. సుదీర్ఘ శత్రుత్వాన్ని తగ్గించి, వ్యక్తిగత మరియు వ్యాపార సంబంధాలను కాపాడుకోవడానికి ఇది మంచి అవకాశం. ఒకవేళ రాజీ కుదరకపోతే, మధ్యవర్తిత్వంలో చెప్పిన ఏ విషయాన్నీ కోర్టులో మరొక పక్షానికి వ్యతిరేకంగా ఆధారంగా ఉపయోగించలేరు. ఈ సదవకాశాన్ని వనపర్తి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకొని కేసులను సులువుగా రాజీ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు మరియు ఫోక్సో న్యాయమూర్తి కోట్ల లావణ్య బాల్ రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కవిత, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కిరణ్, బార్ కౌన్సిల్ కార్యదర్శి వెంకటరమణ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప కాసరగడ్డ మరియు శిక్షణ పొందిన మధ్యవర్తులు పాల్గొన్నారు.



EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.